E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
సంప్రదించండి. 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 74 (కాంప్లిమెంటరీ కాపీ) 6-2 - 2024 పేజీలు : 14
Digital Edition

## 370సీట్లతో బిజెపి మూడోసారి
# అధికారం చేపడుతుంది

వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి 400 సీట్లు
370సీట్లతో బిజెపి మూడోసారి అధికారం చేపడుతుంది
విపక్షాలకు అక్కడ కూర్చున్నే అలవాటు అయ్యింది
కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో విఫలం
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ విసుర్లు



## అధిర్ రంజన్ వ్యాఖ్యలను తిప్పి కొట్టిన
# నిర్మల



## ఆసెంబ్లీలో ఇక జలయుద్ధం

సిద్ధం అవుతున్న అధికార విపక్షాలు
కాంగ్రెస్ సవాళ్లపై ఘాటుగానే స్పందించిన బిఆర్ఎస్
తగు విధంగా సమాధానం ఇస్తామన్న హరీష్

## ఇలాంటి డ్రామాలతో
# దేశం అభివృద్ధి చెందదు

ఢిల్లీ క్రైం బ్రాంచ్ నోటీసుపై కేజ్రీవాల్ విసుర్లు



## జయజయహే రాష్ట్రగీతంగా మార్చడంపై
# హర్షాతిరేకాలు

రేవంత్ నిర్ణయాలపై తెలంగాణవాదుల్లో సానుకూలత
జాతి అస్తిత్వం కోసమే అంటూ రేవంత్ ట్వీట్



## త్వరలోనే జ్ఞానవాపి పై నిజానిజాలు బయటకు వస్తాయి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



## అసెంబ్లీలో బిఆర్ఎస్ నేతల
# బండారం బయటపెడతాం



## నేడు తెలంగాణ భవన్‌కు కెసిఆర్

కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతంపై సమీక్ష

## బీఎస్పీ జిల్లా అధ్యక్షులుగా అతికూర్ రెహమాన్ ఎన్నిక



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

బహుజన్ సమాజ్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా అతికూర్ రెహమాన్ ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో అతికూరు రెహమాన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదివరకు గద్వాల జిల్లా అధ్యక్షులుగా ఉన్న ఎంసీ. కేశవరావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జిగా ఎంపిక కావడంతో గద్వాల జిల్లా అధ్యక్షుని స్థానంలో అతికూర్ రెహమాన్ ని ఎంపిక చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అతికూర్ రెహమాన్ మాట్లాడుతూ బీఎస్పీ నుంచి జిల్లా అధ్యక్షునిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రెండు నియోజకవర్గాలలో నాయకుల్ని, కార్యకర్తలను తయారు చేస్తూ పార్లమెంటు ఎన్నికలలో పోటీలో నిలిచే బీఎస్పీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించే విధంగా కృషి చేస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక విషయంలో కృషి చేసిన పార్లమెంట్ ఇంచార్జి ఎంసీ. కేశవ్ రావుకి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# పూలే విగ్రహం పదేండ్ల తర్వాత గుర్తొచ్చిందా ?

- కాంగ్రెస్ పార్టీ సీనియం నాయకులు కాశన్న యాదవ్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

"మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఇప్పుడు గుర్తొచ్చిందా? గత పదేండ్ల ప్రభుత్వంలో ఉండి ఏం చేశారు ? 'అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశన్న యాదవ్ ఎమ్మెల్సీ కవితను?ప్రశ్నించారు. కాంగ్రెస్?ప్రభుత్వం, రేవంత్?పై విమర్శలు మాని ముందు మందు?స్కామ్? నుంచి బయటపడి క్లీన్?చీట్?తెచ్చుకోవాలన్నారు. ఆమె నమ్మే దేవుడు, తల్లిదండ్రుల సాక్షిగా అక్రమంగా సంపాదించలేదని చెప్పగలరా? అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశన్న యాదవ్ ప్రశ్నించారు. ఆమె లిక్కర్? స్కామ్?ను చూసి.. ఎందుకు కన్నాను అని ఆమె తల్లి ఎంత క్షోభ పడి ఉంటుందోనని ఆయన అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "తెలంగాణ కోసం ఎంతో మంది పోరాడితేగానీ.. మీ నాన్న, మీ అన్న, మీ బావ, మీరు.. ఆ రావు.. ఈ రావు.. ఇంకో రావు పదవుల్లో కూర్చుని దోచుకున్నారు. మీరు పదవులన్నింటినీ అనుభవించి.. అందరినీ శాసించి మంత్రులను డమ్మీలు చేశారు. అప్పటి హోం మంత్రి మహమూద్? అలీ చెప్తే కనీసం కానిస్టేబుల్? ట్రాన్స్?ఫర్? కూడా అయ్యేది కాదు. కానీ, మీరు చెప్తే మాత్రం జరిగిపోయేవి. రాష్ట్రాన్ని మీ కబంద హస్తాల్లో పెట్టుకుని సర్వ నాశనం చేశారు." అని ఫైర్? అయ్యారు.

"కాంగ్రెస్ నేతలు?నర్సిరెడ్డి, దుద్దిళ్ల శ్రీపాదరావులను నక్సలైట్లు చంపేశారని, వారి వారసులు రాజకీయాల్లోకి రావడం తప్పా? జానా రెడ్డి రాజకీయాల నుంచి తప్పుకుని ఆయన కుమారుడికి అవకాశం ఇచ్చారు. అది తప్పవుతుందా?" అని ప్రశ్నించారు. గద్దర్?ను కేసీఆర్, బీఆర్ఎస్? నేతలు గేటు బయట నిలబెట్టి బతికుండగానే చంపేశారని ఆయన మండిపడ్డారు. ఆయన చనిపోయినా



తరతరాలు గుర్తుంచుకునేలా గద్దర్?ను కాంగ్రెస్? పార్టీ, రేవంత్?రెడ్డి బతికించారన్నారు. బీసీల కోసం వాళ్ల త్యాగం ఏమీ అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశన్న యాదవ్ పేర్కొన్నారు.

## పదవి వీడుకోలు ఆత్మీయ అభినందన సభ



ప్రజాగొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజక వర్గం

గత ఐదు సంవత్సరాలుగా నల్లగొండ జిల్లా పెద్ధవూర మండలం పర్వేదుల సర్పంచ్ గా దండ మధుసూధన్ రెడ్డి పదవి భాద్యతలు చేపట్టారు ఆ కాలంలో గ్రామ ప్రగతి కోసం రాజకీయాలను అతీతంగా అహర్నిశలు శ్రమించి తాను చేసినటువంటి గ్రామ పంచాయతీ అబివృద్ధి కోసం వారితో పాటుగా నా పాలకవర్గం మరియు వార్డ్ మెంబర్ రమావత్ బుజ్జి బాబు నాయక్ తో పాటుగా నడిచి విశిష్ట సహకారాలు అందించిన గ్రామ పంచాయతీ పెద్దలు కార్యకర్తలు అభిమానులు నిరుద్యోగ యువతకు స్నేహితులకు అందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదములు సదా మీ సేవలో పాల్తి తండ గ్రామ పంచాయతీ గ్రామ నాయకులు పాల్తి శంకర్ నాయక్, పాల్తి శ్రీను నాయక్, పాల్తి హరిలాల్ అంగోత్ సేవ జగన్ తదితరుల పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేసిన. పి.వి శ్యామ్ సుందర్ రావు..



యాదాద్రి భువనగిరి జిల్లా.ఫిబ్రవరి 5. వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన నాళ్ళ రంగయ్య తల్లి నాళ్ళ అండమ్మ నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందడంతో. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ బిజెపి నాయకులు పి.వి శ్యామ్ సుందర్ రావు .... వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 10,000 రూపాయలు ఆర్థిక సాయం బీజేపీ గ్రామ శాఖ అద్యక్షులు మంగ జగన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ పట్టణ ఉప సర్పంచ్ మైసోల్ల మచ్చగిరి , డోగిపర్తి సంతోష్, మారోజు అనిల్ కుమార్, గుమ్మి సాయి రెడ్డి, మురళి, మోహన్ రెడ్డి, మంగ బాలయ్య, మహేష్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ చలానా చెల్లించాలి



-ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్

ప్రజా గొంతుక గద్వాల టౌన్.

. వాహనదారులు పెండింగ్‌లో ఉన్న చలానాలు చెల్లించాలని ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ తెలిపారు. జిల్లా ఎస్పీ రితురాజ్ ఆదేశాల మేరకు గద్వాల పట్టణ కేంద్రంలో సోమవారం పెండింగ్ చలానాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పెండింగ్ చలానాల చెల్లింపునకు గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎం, ఆన్‌లైన్, మీసేవాలను ఉపయోగించుకుని చెల్లించవచ్చని సూచించారు. ఈ చాలన్ ఆఫర్ చెల్లించేందుకు ఈ నెల 15 వరకే గడువు ముగుస్తుందని తెలిపారు. వాహనదారుల సద్వినియోగం చేసుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ కోరారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ మాట్లాడుతూ

ప్రతీ రోజు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని తెలియజేశారు. ఎక్కువ మంది ట్రాఫిక్ నియమాలపై అవగాహనా లోపం, అధిక వేగం, నిర్లక్ష్యం, మద్యం తాగి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ , ట్రిపుల్ డ్రైవింగ్ , ఓవర్ టేకింగ్ తదితర వాటి వల్ల ప్రమాదాల బారిన పడటమే కాకుండా ఎదుటివారిని కూడా ప్రమాదాల బారిన పడేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ద్విచక్రవాహనాలు నడిపే వారు రోడ్డు భద్రతా నియమాలు పాటించనందునే ప్రమాదానికి గురైనవారిలో 50 శాతం మంది చనిపోతున్నారని చెప్పారు. రాంగ్ రూట్‌లో డ్రైవింగ్, మద్యం తాగి వాహనాలు నడుపవద్దని తెలిపారు. కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడు తమ వెంట హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ పేపర్లు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబంది సుధాకర్, కలిముద్దీన్, కృష్ణ నాయుడు, తదితర వాహనదారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విస్డం విద్యార్థులకు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

లయన్స్ క్లబ్ రాయికల్ వారు ఫిబ్రవరి 4వ తేదీ ఆదివారం రోజున మెట్పల్లి లో జరిగిన రీజియన్ మీట్ కార్యక్రమంలో బ్యానర్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో మొదటి బహుమతి పొందడం జరిగింది. అందులో ముఖ్యంగా శ్రీరామ లక్ష్మణ జానకి సమేత హనుమంతుడు వేషధారణలతో పాటు వారి ప్రవచనాలు, రామాయణ గానం పై లవకుశుల అభినయం ప్రధాన పాత్ర పోషించాయి. అందుకుగాను పౌరాణిక పాత్రలు పోషించి ప్రథమ బహుమతి రావడానికి కారణమైన పట్టణంలోని విస్డం హై స్కూల్ విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు. అలానే అన్ని రంగాలలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ,వారి సర్వాంగీన వికాసానికి కృషి చేస్తూ, నిన్న జరిగిన ట్రస్మా జగిత్యాల జిల్లా ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్ష పదవిని చేపట్టిన పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి ని అభినందిస్తూ వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల ఆది రెడ్డి కార్యదర్శి మొసరపు శ్రీకాంత్ కోశాధికారి గంట్యాల ప్రవీణ్, జడ్పీ కాటిపల్లి రాంరెడ్డి డిసి మ్యాకల రమేష్, కడకుంట్ల నరేష్, బొమ్మ కంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సిఓఈ లో ఐఐటి నీట్ మెటీరియల్ పంపిణి



ప్రభుత్వం విద్యార్థులకు ఎప్పుడు ప్రోత్సాహకాలు అందిస్తుందిబెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

ప్రజా గొంతుక న్యూస్ :

(మంచిర్యాల జిల్లా) బెల్లంపల్లి పట్టణంలో సోమవారం.తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సి ఓ ఈ)బెల్లంపల్లి విద్యార్థులకు ఐఐటి మరియు నీట్ ఫౌండేషన్ కోర్స్ మెటీరియల్ ను ఎమ్మెల్యే గడ్డం వినోద్ పంపిణీ చేశారు. అనంతం విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వ అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. మీరు సాధించే విజయాల ద్వారా బెల్లంపల్లి ప్రతిష్ట మరింత పెరుగుతుందని విద్యార్థులను ఉత్సాహ పరిచారు. ఈ విద్యా సంవత్సరం పలు జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు చూపిన ప్రతిభ అత్యును గతంలో ఉన్నత విద్యా అవకాశాలు సాధించిన వివరాలను ప్రిన్సిపల్ ఐనాల సైదులు ఎమ్మెల్యే కు వివరించగా ఎమ్మెల్యో ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని సాధించాలని ఆయన అబిలషించారు..ఈ సందర్భంగా కళాశాలలో కావలసిన అదనపు తర్వాత గదులు ఇతర సౌకర్యాల విషయమై ప్రిన్సిపల్ పేరెంట్స్ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ కళాశాలలో కావలసిన సౌకర్యాలు ప్రాధాన్యత అంశలను బట్టి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్,నాతరి స్వామి ,పేరెంట్స్ కమిటీ గౌరవాధ్యక్షులు దాగం తిరుపతి,అధ్యక్ష కార్యదర్శులు పుదారి నగేష్ గౌడ్,గోగర్ల రమేష్ సూపరింటిండెంట్ అవదూత రాజశేఖర్,పేరెంట్స్ కమిటీ సభ్యులు ఇప్పరవి,అడ్డూరి వెంకటస్వామి,వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్,జెవిపి పొన్నం శ్రీనివాస్,ఉపాధ్యాయులు యండి కౌసర్, కె.రాజేశ్వర్,దత్తప్రసాద్,గణపతి,విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి అందజేసిన జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ



ప్రజా గొంతుక గద్వాల టౌన్................

గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన నరసింహులుకు వైద్య సేవల నిమిత్తం ఎల్ఓసి ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ చేతులమీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,రాఘురామి రెడ్డి, అనంతపురం రాములు,జలీల్,అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిజిటల్ ఫోటో స్టూడియోను ప్రారంభించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



ప్రజాగొంతుక ప్రతినిధి షేక్ షాకీర్ నాగార్జునసాగర్ నియోజకవర్గము

నల్లగొండ జిల్లాపెద్దవూర మండల కేంద్రంలోడి.వి.కె రోడ్ నందు నూతన అభి డిజిటల్ ఫోటో స్టూడియో ను ప్రారంభించిన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి నూతన ఫోటో స్టూడియో షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలోతిరుమలగిరి సాగర్ మండల యం.పి.పి భగవాన్ నాయక్,మాజీ సర్పంచ్ లు నడ్డి లింగయ్య యాదవ్,శంకర్ నాయక్, నరేష్ నాయక్, జిల్లా నాయకులు రమావత్ రవి నాయక్,మాజీ యం.పి.టి.సి లక్ష్మణ్,మాజీ మార్కెట్ డైరెక్టర్ నడ్డి లక్ష్మణ్,చంద్ర మౌళి నాయక్,సుధాకర్ రెడ్డి,పద్మాలయ వెంకట్,మద్ది మడుగు మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 14 నేషనల్ కబడ్డీ జట్టులో పాల్గొన్న విద్యార్థికి సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్:

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన వేముల శాన్వి అండర్ 14 నేషనల్ కబడ్డీ జట్టులో తెలంగాణ రాష్ట్ర నుండి నేషనల్ స్థాయిలో కబడ్డీ పోటీల్లో పాల్గొన్న శాన్వి ను ఎస్ఐ అజయ్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వేముల సామ్రాట్, నాయిని మహేష్, బందారపు రాజేష్ తదితరులు ఉన్నారు.



# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం..

**-ప్రతి నెల అద్దె మేమే చెల్లిస్తాం.**

ప్రజా గొంతుక /గోదావరిఖని ప్రతినిధి:

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని ప్రతి నెల రేషన్ షాపు అద్దె మేమే చెల్లిస్తామని రామగిరి మండలం ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లోనీ గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య...... మాట ఇచ్చిన ప్రకారం రాంనగర్ అక్కలకు అన్నలకు రేషన్ బియ్యం రాంనగర్ ప్రజలకు అందుబాటులోనే పోయిస్తాననీ చెప్పిన విధంగానే ప్రతి నెల రూమ్ కు రెంటు 1000 ఇచ్చి రాంనగర్ లో నే బియ్యం పోయించడం జరుగుతుంది అని లావణ్య అన్నారు ...... గతం లో గ్రామ పంచాయతీ ఏరియాలలో ఒకే చోట రేషన్ బియ్యం పోసేవాళ్ళ .. గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య సర్పంచ్ గా గెలుపొందినప్పటినుండి గ్రామ పంచాయతీ ఏరియాలలో వాళ్ళకు అక్కడే బియ్యం పోయించారు రాంనగర్ ప్రజలకు రాంనగర్ లో నే ఒక రూము రెంటుకు నెలకు 1000 వెయ్యి రూపాయల రెంటు ఇచ్చి బియ్యం పోయించేవారు 5 సంవత్సరాలనుండి ఎక్కడి వాళ్ళకు అక్కడే బియ్యం పొయించడం జరుగుతుందని రామగిరి లావణ్య అన్నారు మరియు రాంనగర్ ప్రజలకు పదవిలో ఉన్న పదవిలో లేకున్నా రేషన్ బియ్యం రాంనగర్ ప్రజలకు అందుబాటులో ప్రతి నెల రేంటు కట్టి



బియ్యం పోయిస్తానని లావణ్య అన్నారు ఈకార్యక్రమంలో డీలర్ రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గంగుల శ్రీనివాస్ కు జాతీయ పురస్కారం



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్:

రాయికల్ మండలం మైతపూర్ గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాస్ సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారుగతంలో నిరుపేద లకు అన్నదానం, పేద యువత వివాహానికి ఆర్థిక సహాయం, రోగులకు ఆర్థిక చేయూతఇలా ఆయన చేసిన అనేక సేవలను పురస్కరించుకొనియువ చైతన్య యూత్ వెల్ఫేర్ సొసైటీ తెలంగాణజాతీయ నాయకులు వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవాలను పురస్కరించుకొని జాతీయ పురస్కారాలు వరంగల్ జిల్లా హన్మకొండ పట్టణంలోని టివిన్జీవో భవన్ గంగుల శ్రీనివాస్ జాతీయ పురస్కారాన్ని అందించారుఇట్టి సందర్భంగా ఆయన చేసిన సేవలను నిర్వాహకులు కొనియాడారు.

## మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు మృతి తీరని లోటు




టిఎస్ఆర్టిసి మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు మృతి తీరనిలోటని మాజీ టిఎస్ఆర్టిసి చైర్మన్ సోమవరపు సత్యనారాయణ పేర్కొన్నారు, హైదరాబాదులో చికిత్స పొందుతూ ఆయన మరణించడాన్ని పెద్దపల్లి ప్రజలు జీవించుకోలేకపోతున్నారని అందరితో కలుపుగోలుగా ఉండే మనిషి బిరుదు రాజమళ్ళని ఆయన కొనియాడారు, తెలుగుదేశం పార్టీలో చురుకైన నాయకునిగా కార్యకర్తగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా పెద్దపల్లి ఎమ్మెల్యేగా పనిచేసిన బిరుదు రాజమల్లుతోతో తనకు అభినాభా సంబంధం ఉందని సోమవారపు సత్యనారాయణ ఈ సందర్భంగా పేర్కొన్నారు ఆయన మృతి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు కాకుండా వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు ఆయన మృతి పట్ల సోమవరపు సత్యనారాయణ సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నారు.

## ఒత్తిడి లేని చదువులు విజయాలకు సోపానాలు - బుసిరెడ్డి...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాసి విజయం సాధించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం గుర్రంపోడు మండలం పోచంపల్లి ఉన్నత పాఠశాలలో బుసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు మొదటిసారిగా అల్పాహారాన్ని అందించింది. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ బుసిరెడ్డి ఫౌండేషన్ పేద విద్యార్థులకు వెన్నుదన్నుగా నిలబడుతుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞను పొందుతారని అన్నారు. ఫౌండేషన్ ద్వారా పాఠశాలలోని అందరు విద్యార్థులకు ఉదయం,సాయంత్రం వేళల్లో అల్పాహారం గా చిరుధాన్యాలు,పౌష్టిక ఆహారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె.రామాచారి, గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మల అంజిరెడ్డి, పోచంపల్లి జ్ఞాన సరస్వతి గ్రంధాలయ నిర్వాహకులు వేముల శేఖర్,శంకర్, కూర్మాల్ రెడ్డి, సోమ రాములు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటయ్య, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, సుధీర్ బాబు, పుష్పలత, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులందరికీ కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలి




రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

రాజేంద్ర నగర్ జనవరి 4 ప్రజా గొంతుక :

రాజేంద్రనగర్ మున్సిపల్ డిప్యూటీ ల్యాండ్ కమిషనర్ను సోమవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ ) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ2024 ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మున్సిపల్ రంగంలో పనిచేసే కార్మికుల అందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలి. చాలీచాలని జీతాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు.

రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ప్రమాదశాస్త్రి కార్మికుడు విధినిర్మాల్లో మరణిస్తే మరణించిన కార్మిక కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అమలు చేయాలన్నారు. మరణించిన కార్మికుని కుటుంబం నుండి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. మున్సిపల్ రంగంలో పనిచేసే కార్మికులకు జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్, అధ్యక్షులు ఏ.సాయిలు, సహాయ కార్యదర్శి ఏ.రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సారూ అంగన్వాడీ కట్టించండి సారూ

అంగన్వాడీ పిల్లలు తల్లితండ్రుల వేడుకోలు

వర్షాకాలం తడుస్తూ చలి కాలం వణుకుతూ చిన్న పిల్లలు అనేక ఇబ్బందులు

కోతుల బెడదతో భయాందోళనలో పిల్లలు

పిల్లల తల్లిదండ్రుల అవేదన

**ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో చిన్న పిల్లల అంగన్వాడీ సెంటర్ లేక ప్రాథమిక పాఠాశాల అవారణ లో కోతులు బెడద మరో పక్క చలి లో నడుస్తున్న వైనం.అంగన్వాడీ పిల్లల కుర్చీలు, ఆట సామగ్రి మరియు వంట సామగ్రి సైతం పెట్టుకునే జాగ లేక ప్రాథమిక పాఠశాల ఒక తరగతి గదిలో ఒక మూలన పెట్టుకోవాల్సిన పరిస్థితి.పిల్లలకు అందించే ఆహారం కూడా బయటే వంట చేయాల్సిన దుస్థితిలో సుందిల్ల అంగన్వాడీ కేంద్రం నడుస్తున్న తీరును చూసి గ్రామస్థులు పిల్లల తల్లి తండ్రుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పనికి రాని రైతు వేదికలు మరియు క్రీడా ప్రాంగణాలు మరియు నిర్మాణం పూర్తి కానీ కుల భవనాలు కట్టించిన కెసిఆర్ కి ప్రభుత్వ పాటశాల లో రెండు తరగతుల పిల్లలు 20మంది పిల్లలు ఉంటే అంగన్వాడీ లో ఉన్న పిల్లలు 22 మంది ఉన్నారు. పిల్లలు చదువుకునే అంగన్వాడీలు కేంద్రాలు నిర్మించాలి పౌష్ఠికాహారం అందించలేక పరిపాలనా సాగించిన గత ప్రభుత్వ కెసీఆర్ సారూ పాలనను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.



అంగన్వాడీ టీచర్ మరియు పిల్లల తల్లిదండ్రుల గ్రామ సర్పంచ్ మరియు ప్రభుత్వ అధికారుల దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదు.కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం మారిన వేళ స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పట్టించుకోని అంగన్వాడీ కేంద్రం నిర్మాణం చేపట్టాలని పిల్లల తల్లి తండ్రులు గ్రామస్థులు వేడుకుంటున్నారు.

## డిండి మండల సిపిఐ పార్టీ సర్పంచులకు వార్డు మెంబర్లకు సన్మానం




ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

డిండి మండలంలో వివిధ గ్రామాల సిపిఐ పార్టీ సర్పంచులకు మరియు వార్డ్ మెంబర్లకు డిండి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో సర్పంచులకు వార్డు మెంబర్లకు సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలతో శాలువా కప్పి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నల్గొండ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూ%శీ% బుచ్చిరెడ్డి,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనొద్దీన్ గోనకోల్ సర్పంచ్ బొల్లె మంజుల శైలేష్, రహమంతపూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి,సింగరాజుపల్లి వార్డ్ మెంబర్ ఎలిమినేటి మణెమ్మ హుస్సేన్,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కలకొండ కాంతయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గురి నర్సింహ,నూనె వెంకటేశ్వర్లు, ఎనమల్ల నవీన్,వంకేశ్వరం చక్రి,సోమిడి శ్రీను,సురిగి వినయ్,వెంగలయ్య,ప్రవీణ్,లింగమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్ ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 5 /



భద్రాద్రి కొత్తగూడెం సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి5 సోమవారం కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్ ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరాం ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగుదారులకు అందించేందుకుగాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో మొత్తం11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఫిబ్రవరి 5 న కొత్తగూడెం ఏరియాలోని జెవిఆర్ ఓసి నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. అలాగే సింగరేణి సంస్థలో మన జేవిఆర్ఓసి అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేస్తున్నందుకు మనం గర్వపడాలని అలాగే మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

అనంతరం డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు జేవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్.వెంకటాచారి, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, ప్రాజెక్టు ఇంజనీర్ లక్ష్మణమూర్తి, మేనేజర్ నరసింహారావు, రక్షణాధికారి రాందాస్, సీనియర్ పిఓ కే.దేవదాస్ ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



ప్రజా గొంతుక గద్వాల టౌన్............

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో వివిధ ప్రాంతల నుండి ఆసరా పెన్షన్లు 2 ,భూ సమస్యలపై , ఇతర సమస్యలకు సంబంధించి 55, మొత్తం 57 దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

యాదాద్రిభువనగిరిజిల్లాఫిబ్రవరి5
వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలం వెలువర్తి గ్రామానికి చెందిన పసల సతీష్ (24) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అతని భార్య ఫిర్యాదు మేరకు వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. ఆమె భర్త పసల సతీష్ కుమార్ మద్యానికి బానిసయ్యాడు. అలాగని మద్యం సేవించడం మంచి అలవాటు కాదని.ఆమె కుటుంబ సభ్యులు భర్తను మందలించారు. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈనెల 4వ తారీఖున ఆమె భర్త తమ పొలానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అయితే ఇంటికి తిరిగి రాకపోవడంతో రాత్రి వరకు ఫోన్ చేసినా స్పందించలేదు. ఆ తర్వాత 05 న 06.00 గంటలకు ఆమె మామ బాలస్వామి తమ పొలానికి వెళ్లగా, అక్కడ తన భర్త బాదం చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని అతని భార్య ఫిర్యాదులో పేర్కొన్నదని తెలిపారు. వెంటనే ఆమె గ్రామస్తులు మాదాసు మరియన్న, మాదాసు జోసెఫ్, చిన్న బత్తిని బాలస్వామి, ఆమె మామ మృతదేహాన్ని కిందకు దించి మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు. అయితే తన భర్త మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని చెప్పింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వలిగొండ ఏఎస్ఐ ఎం. శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు.

## ఒకటో తేది నాడు జీతాలు ఇచ్చిన సి.ఎం కు కృతజ్ఞతలు

యూనియన్ జిల్లానేత జయప్రకాష్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల ఒకటవ తేదీన వేతనాలు విడుదల చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఐ ఎన్ టి యు సి జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాశ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి నెల ఒకటవ తేదీన రెగ్యులర్ ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్లుగానే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు ఇవ్వాలనీ, ఆ విధంగా ఆర్థిక శాఖ కు ఆదేశాలు జారీ చేయాలని, అలాగే పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కూడా ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలనీ సి. ఎం. రేవంత్ రెడ్డి కి ఆయన విజ్ఞప్తి చేశారు

## గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు వేతనాలు చెల్లించాలి




కమీషనర్ మరియు ప్రిన్సిపాల్ సెక్రటరికి వినతి పత్రం అందజేత
గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

రాష్ట్ర సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ మరియు ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ఏఎన్ఎంల జీతాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఆరు నెలలు గడుస్తున్నా వేతనాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చిన్న పిల్లలను ఎత్తుకొని వెళ్లి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్నామని వాపోయారు. ఆరు నెలల పాటు పని చేయించుకుని ఇంతవరకు జీతాలు ఇవ్వకుండా ఏ విధంగా పని చేయాలి అని ప్రిన్సిపల్ సెక్రెటరీ,కమిషనర్లను అడగగా వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏఎన్ఎం ల యొక్క వేతనాలు చెల్లిస్తామని మీరు దిగులు పడవద్దని భరోసా ఇచ్చారు.గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న యూనియన్లకు వెంటనే నెలసరి జీతాలు వెయ్యకపోతే రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.వెంటనే ఏఎన్ఎం లకు న్యాయం చేయాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు కమిషనర్ ని కలిసి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శివరాం నాయక్ ,ఏఎన్ఎంలు చిన్నమ్మ, స్వప్న, లక్ష్మి, సతి బాయి,సభిత, శారదా, చామంతి,సంతోష,సంధ్య, కళ్యాణి,స్వెచ,అనిత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం చేరుకున్న పాదయాత్ర



### భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

### 8 రోజులపాటు సాగిన పాదయాత్ర

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

బండ్ల శివ బాబు ఆధ్వర్యంలో కొనసాగిన పాదయాత్ర బృందం సోమవారం శ్రీశైలం చేరుకుంది. జనవరి 29 సోమవారం రామేశ్వరంలో ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అక్కడి పాదయాత్రను ప్రారంభించారు.జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో పాటు సుమారు 60 మంది బృందం ఈ పాదయాత్రలో పాల్గొన్నారు.ఎనిమిది రోజులపాటు నడిచి శ్రీశైలం చేరుకొని సోమవారం భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ యుగేందర్,చిన్న,బచ్చుల నరసింహ,మాజీ సర్పంచ్ ఆగమయ్య,కాశిరెడ్డి గూడ కుమార్,మల్లయ్య,జనార్ధన్, దాసరి నరసింహ,మేకల రాఘవేందర్ యాదవ్, మల్లేష్,మాధవరెడ్డి,శేఖర్ రెడ్డి, నరసింహ,గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో

# పనిచేస్తున్న ఏఎన్ఎం లకు వేతనాలు చెల్లించాలి

కమీషనర్ మరియు ప్రిన్సిపాల్ సెక్రటరికి వినతి పత్రం అందజేత
గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): రాష్ట్ర సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ మరియు ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ఏఎన్ఎంల జీతాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఆరు నెలలు గడుస్తున్నా వేతనాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చిన్న పిల్లలను ఎత్తుకొని వెళ్లి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్నామని వాపోయారు. ఆరు నెలల పాటు పని చేయించుకుని ఇంతవరకు జీతాలు ఇవ్వకుండా ఏ విధంగా పని చేయాలి అని ప్రిన్సిపల్ సెక్రెటరీ,కమిషనర్లను అడగగా వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏఎన్ఎం ల యొక్క వేతనాలు చెల్లిస్తామని మీరు దిగులు పడవద్దని భరోసా ఇచ్చారు.గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న యూనియన్లకు వెంటనే నెలసరి జీతాలు వెయ్యకపోతే రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.వెంటనే ఏఎన్ఎం లకు న్యాయం చేయాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు




కమిషనర్ ని కలిసి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శివరాం నాయక్ ,ఏఎన్ఎంలు చిన్నమ్మ, స్వప్న, లక్ష్మి, సతి బాయి,సభిత, శారదా, చామంతి,సంతోష,సంధ్య, కళ్యాణి,స్వెచ,అనిత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్ హుడా కాలనీలో డాక్టర్ ఫ్రాన్సిస్ హాస్పిటల్ ను ప్రారంభించిన

## రవికుమార్,ఫ్రాన్సిస్ శకుంతల ఫ్రాన్సిస్,డాక్టర్ ప్రత్యూష ఫ్రాన్సిస్








ప్రజా గొంతుక న్యూస్ :రంగా రెడ్డి బ్యూరో ఆర్ ఆర్ గౌడ్

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీలో డాక్టర్ ఫ్రాన్సిస్ హాస్పిటల్ ను రవికుమార్,ఫ్రాన్సిస్ శకుంతల ఫ్రాన్సిస్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగిందని డాక్టర్ ప్రత్యూష ఫ్రాన్సిస్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రత్యూష ఫ్రాన్సిస్ మాట్లాడుతూ...అత్యధిక టెక్నాలజీతో హాస్పటల్ ప్రారంభించి దంత పరీక్షలు,జుట్టు,కంటి,ఫిజియోథెరపీ చికిత్స సేవలు,ల్యాబ్ సేవలు,సాధారణ వైద్య తనిఖీఫార్మసీ వ్యకిగత జాగ్రతవ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని సూచించారు.ఐ చెక్ అప్ పెయిన్ రిలీఫ్,పెదవి కరెక్షన్,బోటాక్స్,ఫిల్లర్స్ డెంటల్,ముఖం దిద్దుబాటు తదితర విభాగాల వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్ కుమార్ ఫ్రాన్సిస్,డాక్టర్ వైష్ణవి,డాక్టర్ ప్రగతి,డాక్టర్ సునీత,డాక్టర్ ఇమ్రాన్,ఎండి జాంగిర్,అనిత, శ్రావణి,నూర్జహాన్,మరియమ్మ, అమీనా,తదితరులు పాల్గొన్నారు.

## 16 న తల పెట్టిన దేశ వ్యాప్త బంద్ ను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకి స్తు ఈనెల 16 న జరిగే గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఏడబ్ల్యుయూ ఏఐకెఎస్ సిఐటియూ ప్రజా సంఘాల అధ్వర్యంలో షాద్ నగర్ సిడిపిఓ కార్యాలయంలో అంగన్వాడి టీచర్లతో కలిసి సమ్మెనోటీసులు సిడిపిఓ కు అందజేశారు గ్రామపంచాయతీ కార్మికులతో ఫరూఖ్ నగర్ మండల ఎంపీడీవో సమ్మెలో నోటీసును అందించారు. ఈ సంధర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రాజు మాట్లాడుతూ... కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన వ్యవసాయ చట్టాలను తెచ్చి కార్పోరేట్ శక్తులకు అప్ప చెప్పడం కోసం పూనుకుంటే. ఢిల్లీ సరిహద్దుల్లో 12 నెలలు పాటు రైతాంగం పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు చేయడంతో ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేశారు. కానీ ప్రమాదం పొంచి వుంది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఎరువుల ధరలు విపరీతంగా పెంచి రైతుల నడ్డి విరుస్తుంది. ఉపాధి హామీ చట్టం తీసి వేయడం కోసం చట్టంలో అనేక మార్పులకు తెచ్చింది. పోరాడి సాధించిన కార్మిక చట్టాలను 4 లేబర్ కొర్డులగా మార్చి కార్మికులకు వున్న హక్కులను హరిస్తుంది బీజేపీ ప్రభుత్వం. పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయడం లో పూర్తిగా విఫలం అయ్యింది. పేదల పైనా మోయలేని భారాలు వేసి వారి బ్రతుకులతో చెలగాటం ఆడుతున్నారు. కాబట్టి బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పైన ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్ లొ అన్నిరకాల ప్రజలు కార్మికులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సంధర్భంగా పిలుపు



ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ నాయకులు శివ శ్రీకాంత్ అంగన్వాడి టీచర్ షాద్ నగర్ ప్రాజెక్ట్ యూనియన్ నాయకురాలు జయమ్మ మమత అమృత సంగీత. గ్రామపంచాయతీ కార్మికులు ప్రమీల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ కి సన్మానం

దేవరకద్ర /చిన్న చింతకుంట(ప్రజా గొంతుక)

చిన్న చింత కుంట మండలం కురుమూర్తి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన అర్ డబ్ల్యూ ఎస్ ఏఈ రఘు ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు %ూ% కుర్మన్న ,మాజీ వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, శంకర్, మాల కృష్ణయ్య మరియు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి సురేష్ , ఏన్ స్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజు లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి , గ్రామ పెద్దలు మరియు యువకులు తదితరులు



పాల్గొనడం జరిగింది.

### టేకుమట్ల.తాజా మాజీ సర్పంచ్ గోనె

# సుమలత నర్సయ్యకు గజమాలతో ఘనంగా సత్కారం

**గ్రామ ప్రజల ఆదరణ ఎప్పటికీ మరిచిపోము**

**సన్మాన కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గోనె సుమలత నర్సయ్య**

ప్రజా గొంతుక న్యూస్:

(మంచిర్యాల జిల్లా) జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో సోమవారం తాజా మాజీ.సర్పంచ్ మరియు పాలకవర్గం పదవీ కాలము జనవరి లో ముగిసిన సందర్భంగా గ్రామంలోని.మినీ కమ్యూనిటీ హాలో తాజా మాజీ సర్పంచ్ గోనె సుమలత నర్సయ్య ఉప సర్పంచ్ లక్ష్మి నర్సయ్య 12 మంది వార్డ్ మెంబెర్స్ గ్రామపంచాయతీ సిబ్బందిని కో ఆప్షన్ మెంబర్స్ బల్ల రజెల్లు ఏస్కూరి రఘునాథ్ మాజీ సర్పంచును మాజీ.ఎంపీటీసీను గజమాలతో సత్కరించి చిత్రపటాన్ని వారికి బహుకరించినారు

**పదవితో సంబంధం లేకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా**

**తాజా.మాజీ సర్పంచ్ గోనె సుమలత నర్సయ్య**

అనంతరం మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు మాకు సహకరించిన గ్రామపంచాయతీ వార్డు మెంబర్స్ కి పంచాయతీ అధికారులకి గ్రామ ప్రజలకు మమ్ముల ఈరోజు సన్మానించిన గ్రామ పెద్దలకి మా మిత్రులకి పేరుపేరునా కృతజ్ఞతలు గడిచిన 15 సంవత్సరాలుగా ఈ గ్రామ పంచాయతీలో నన్ను ఆదరించిన గ్రామ ప్రజలకు ఏమిచ్చినా ఈ రుణం తీర్చుకోలేనని పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవలో మీలో ఒకడిగా ఉంటానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బడుగు రవి పి.ఎ.సి.ఎస్ చైర్మన్ గుండు తిరుపతి మాజీ సర్పంచ్ లింగమ్మ మాజీ ఎంపీటీసీ మారుతి మారుతి టేకుమట్ల కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ జలంపల్లి మల్లేష్ బల్ల రమేష్ అయ్యగారు సంపత్ పాల్గొన్నారు.





### భవ్య,వైష్ణవి మృతికి కారణమైన

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**-సామాజిక సేవా కార్యకర్తలు వంగ భీమ్ రాజ్,మంతెన మణి**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

భువనగిరి యాదాద్రి జిల్లా కేంద్రంలోఎస్సీ వసతి గృహంలో ఇద్దరు విద్యార్తినిలు భవ్య,వైష్ణవి మృతి పై నిందితులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని జనగామ సామాజిక సేవా కార్యకర్తలు వంగ భీమ్ రాజ్,మంతెన మణిలు కోరారు.శనివారం 10వతరగతి విద్యార్థినిలు భవ్య మరియు వైష్ణవి ఇద్దరు అనుమాన స్థితిలో మరణించడం చాలా బాధాకరం అని,ఈ

విషయం పై వెంటనే హెూంశాఖ విచారణ చేపట్టి నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుతో వార్డెన్పనితీరును పర్యవేక్షించాలని విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి మరియు పోకిరిల నుండి రక్షణ కల్పించాలనిదయచేసి పరిసర ప్రాంతాలను టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు పహారా చేస్తూ సెక్యూరిటీ కల్పించాలని హాస్టల్ఉన్నత అధికారులను నెలకు ఒక్కసారైనా హాస్టల్లో సందర్శించి అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వాలని వార్డెన్ ల

పనితీరు ఉన్నత అధికారులు సంబంధిత హాస్టల్ లను పర్యవేక్షించాలని మానసిక స్థితిగతులపై బాల బాలికలకు ఆరోగ్య పరీక్షలునిర్వహించాలని మానసిక ధైర్యాన్ని ఇచ్చేలా మోటివేషనల్ ధైర్యాన్నిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి బావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని అందుకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రివర్యులురేవంత్ రెడ్డి ని కోరుతున్నాం అన్నారు.హెూంశాఖ ఆద్వర్యంలో



తెలంగాణలో ఉన్న అన్ని జిల్లాల్లో ఉన్న హాస్టల్ లపై విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి హాస్టల్లోపర్యవేక్షణ చేసి విద్యార్థిని విద్యార్థులకు అండగా నిలవాలని వారిని కాపాడాలని కోరుతున్నామన్నారు.

## వేదిక్ మ్యాథ్ అబాకసులలో డివిజనల్ స్థాయి లపోటీలలో లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రతిభ



ఫిబ్రవరి 5 కల్వకుర్తి ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

33 స్కూల్స్ నుండి ప్రతి లేవల్ లో 250 మంది విద్యార్థుల చొప్పున 700 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ డివిజనల్ లెవెల్ పోటీలలో ఉమ్మడి రంగారెడ్డి మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల నుండి మా విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఈ రెండు విభాగాలలో మొదటి మరియు రెండవ బహుమతులు గెలుచుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు వేదిక్ మ్యాథ్ మొదటి ప్రైజ్ ఎం ఐశ్వర్యా రెడ్డి ఏడవ తరగతి మరియు అబాకస్ స్టార్ జూనియర్ సెకండ్ లెవెల్ లో పి స్నేహలత, మూడవ తరగతి 23/25 ఈ లక్ష్మీ ప్రియ రెండో తరగతి, ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ తెలియజేశారు వేదిక మ్యథ్ మరియు అబాకాసులను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులతో మ్యాథ్ పై పట్టు సాధిస్తారని ఇది వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది వీటి సాధన ద్వారా గణిత సమస్యలను విద్యార్థులు వేగంగా సాధించే సామర్థ్యం పెరుగుతుంది పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజి గౌడ్ డైరెక్టర్ సావిత్రి కరస్పాండెంట్ సుజాత అకాడమిక్ అడ్వైజర్ సుదర్శన్ రెడ్డి ఉపాధ్యాయులు శ్వేత హైమావతి రాధిక గీత స్వాతి చలం శ్రీశైలం వెంకటేశ్వర్లు శ్రీ జన్య మమత తేజ నందిని విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## 2024 ఫిబ్రవరి 16 వ, తేదీన దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె,



**గ్రామీణ భారత్ బందులో రాష్ట్రంలోని ఆశా వర్కర్లందరూ పాల్గొంటారని తెలియజేస్తూ సమ్మె నోటీసు ఇచ్చుట గురించి**

ఫిబ్రవరి 5 కల్వకుర్తి (ప్రజా గొంతుక ప్రతినిధి పార్థు)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఐ ఎన్ టి యు, సిఏ ఐ టి యు, సిఐటియు,హెచ్ ఎం ఎస్,ఐఎఫ్ టి యు, బి ఆర్ టి యు, టి ఎన్ టి యుసి, ఏ ఐ యు టి యు సి, కార్మిక సంఘాలు వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక 2024 ఫిబ్రవరి 18న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయి, తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉద్యోగ సంఘాలకు అనుబంధ యూనియన్ గా ఉన్న మేము ఎన్ హెచ్ ఎం స్కీముకు బడ్జెట్ పెంచాలని ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ 26,000 లు ఇవ్వాలని కోరుతూ ఈ జాతీయ సమ్మెతో పాటు గ్రామీణ బందులో భాగస్వాములమౌతామని తెలియజేస్తూ పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ ఒకటి అనుసరించే ఈ సమ్మె నోటీసు చేస్తున్నాము, ఫిబ్రవరి 2024 ఫిబ్రవరి 16న జరుగునున్న దేశవ్యాపిత సమ్మెలో మా యూనియన్ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు లోని ఆశా వర్కర్లందరూ పాల్గొంటారని తెలియజేస్తున్నాను ఈ సమ్మెకు సంబంధించిన విమాళ్లను దీనితో జతపరుస్తున్నాను

## ప్రమాదాలకు అడ్డుకట్ట వేసే దిశగా పోలీసు అధికారులు కార్యచరణ

**రాంచంద్రాపూర్ లో వేగ నియంత్రణ కోసం బారిగేట్ల ఏర్పాటు**

**హెల్మెట్ , సీట్ బెల్ట్ తప్పనిసరిగా విధిగా పాటించాలి.**

**కొందుర్గు ఎస్సై కృష్ణయ్య వెల్లడి**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

గత కొంతకాలంగా కోందుర్గ మండల పరిధిలోని రామచంద్రాపూర్ చౌరస్తా సమీపంలో డేంజర్ జోన్ తో నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని భీం పే బ్యాక్ సొసైటీ సభ్యులు మండల ఎస్సై కృష్ణయ్య అధికారికి తమ సమస్యలను విన్నవించగా సానుకూలంగా స్పంది ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు రామచంద్రపూర్ చౌరస్తాలో వేగ నియంత్రణ కోసం భారీ గేట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... వాహనదారులు నియమ నిబంధనలు పాటించి తమ గమ్యస్థానాలను సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి వాహనాలను డ్రైవ్ చేయాలని, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని కోరారు. వాహనదారులను సురక్షితంగా చేర్చేందుకు పోలీస్ అధికారులు ఇలాంటి చర్యలు తీసుకోవడం



అభినందనీయమని పలువురు అభినందిస్తున్నారు. సమయస్ఫూర్తితో ఆలోచించే అధికారులు ఉండడంతో హర్షం వ్యక్తం చేస్తూ పలువురు ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ దర్గా సరస్వతి వెంకటేష్ ,గ్రామ వార్డు మెంబర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 113,114 సర్వేనెంబర్ల ప్రభుత్వ భూమిని రక్షించండి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోనీ 113,114 సర్వేనెంబర్లతో ప్రభుత్వ భూమిని కొంత మంది భూకబ్జా దారులు అక్రమంగా అక్రమించగా ఇట్టి విషయాన్ని పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకవచ్చి అర్ డి ఓ అయిన మీకు తెలుపగా వెంటనే స్పందించిన మీరు జనవరి 20 న అట్టి భూమిని సర్వే చేయించి హద్దురాల్లు నాటి బౌండరీలను ఫిక్స్ చేశారు.కానీ రెండు రోజులు తిరగక ముందే గుర్తుతెలియని వ్యక్తులు అట్టి హద్దురాల్లను రాత్రి వేళలో కూల్చేశారు.113,114 సర్వెనెంబర్లలోని ప్రభుత్వ భూమిని ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని స్తానిక అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అట్టి ప్రభుత్వ భూమికి సరైన రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ కార్యకలాపాల కోసం ఉపయోగపడే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ స్తానిక జర్నలిస్టుల రిలేనిరహార దీక్షలు నాలుగు రోజులుగా చేస్తున్నాము.ఇట్టి ప్రభుత్వ భూమినీ ఎంతో కాలంగా జర్నలిజాన్ని నమ్ముకొని బ్రతుకుతున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలనికోరుతున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం పాత్రికేయులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్



**ముఖ్యఅతిథిగా హాజరైన షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ ఎల్.రవీందర్ నాయక్**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

కృష్ణవేణి హై స్కూల్ భాగ్యనగర్ కాలనీ నందు ఫుడ్ ఫెస్టివల్ స్కూల్ ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థిని,విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థిని , విద్యార్థులు బయట దొరికే జంక్ ఫుడ్స్ తినవద్దని ఇలా తినడం వల్ల అనారోగ్య పాలవుతారని వారు విద్యార్థులకు ఉద్దేశించి చెప్పారు. అదేవిధంగా ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా స్కూల్ విద్యార్థులకు రకరకాల పిండి వంటలు, బిర్యానీలు రకాలైన సాంప్రదాయ రుచులను తమ చేతి ద్వారా వండి ఫుడ్ ఫెస్టివల్ ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్,విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ శ్రీనివాస్ ను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :

జనగామ పట్టణకేంద్రం 21వ వార్డ్ కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్ తండ్రి కర్రె కొమురయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు.విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సోమవారం అక్కడికి చేరుకొని కొమురయ్య చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళు లు అర్పించారు.అనంతరం కౌన్సిలర్ శ్రీనివాస్ ను ఎమ్మెల్యే పల్లా పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు.

## ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలి

**/ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా**

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కార్మికులు ఈ నెల 16న జరిగే సమ్మెను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు తమకు ఉన్నటువంటి సమస్యలను చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో విన్నావించడం జరిగినది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ కార్మికులు అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్నా కనిసవేతనం అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారు.ఇకనైనా నూతన ప్రభుత్వం కనీస వేతనం అమలు చేసి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు కొంతం శ్రీనివాస్ రెడ్డి నరసింహా అన్నపూర్ణ శ్రీలత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చిన దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాదా



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుస్తులు, భోజనాల ఏర్పాటు చేసినట్లు చైర్మన్ గంట రాధా తెలిపారు సోమవారం మణుగూరు మండలం తిర్లపురం పంచాయతీ పరిధిలోని వలస ఆదివాసి గ్రామమైన పెద్దపెల్లిలో సుమారు 200 మంది పిల్లలకు మరియు వృద్ధులకు భోజనం వసతి, మహిళలకు చీరలు పంపిణీ చేశామన్నారు ఈ సందర్భంగా చైర్మన్ గంట రాధా మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామంలో పిల్లలు మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని అన్నారు వారందరికీ టెస్టులు నిర్వహించి మందులు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు దుస్తులు భోజన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ట్రస్ట్ సభ్యులకు మరియు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలపై అత్యాచారం చేస్తే కఠినంగా శిక్షించాలి

మహిళా సేవ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మేస వేదవతి డిమాండ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:



మాయమైపోతున్నడు అబ్బా మనిషి అన్నవాడు , మానవత్వం లేక పసి మొగ్గలపైన ఆత్యాచారలు చేసి కామం తిర్చుకుంటున్నారు.ఎక్కడ ఉన్నాయి చట్టాలు , నిందితులకు చూట్టాలుగా మారుతున్నాయి. శిక్షలు కఠినంగా ఎప్పుడు అమలు అవుతున్నాయి.పసిమొగ్గలు కనుమరుగు అయిన తరువాత కానరాని లోకాలకు పోయినాక తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిన తరువాతన నా భారతదేశ ప్రజాలరా సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఉంది.మన ఆడపిల్లలకూ ఇంటి పక్కన తాత , బడిలో పంతులు , డ్రైవర్లు , ఇరుగుపొరుగువారితో భద్రత లేకుండా పోయింది.6 నేలలు నుంచి మైనర్ బాలికలను ఆత్యాచారలు చేసి చంపుతున్నారు. సోమవారం రోజున మన షాద్ నగర్ లో 3 సంవత్సరాల నడకరాని , మాటలురాని తల్లి పాలు త్రాగుతున్న పసి మ్నొగ్గపైకి కామంతో ఆత్యాచారనికి పాల్పడ్డ ముసలి మనవ మృగాన్ని దిశ నిందుతుల వలే ఎన్ కౌంటర్ చేయాలి. చేయ్యని పక్షములో రాస్తారోకోలు , ఆందోళనలు చేపడుతామని హేచ్చరింస్తున్నము అన్ని మహిళా సేవ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మేస వేదవతి డిమాండ్ చేసారు.

## మహిళలపై అత్యాచారం చేస్తే కఠినంగా శిక్షించాలి



మహిళా సేవ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మేస వేదవతి డిమాండ్

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

మాయమైపోతున్నడు అబ్బా మనిషి అన్నవాడు , మానవత్వం లేక పసి మొగ్గలపైన ఆత్యాచారలు చేసి కామం తిర్చుకుంటున్నారు.ఎక్కడ ఉన్నాయి చట్టాలు , నిందితులకు చూట్టాలుగా మారుతున్నాయి. శిక్షలు కఠినంగా ఎప్పుడు అమలు అవుతున్నాయి.పసిమొగ్గలు కనుమరుగు అయిన తరువాత కానరాని లోకాలకు పోయినాక తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిన తరువాతన నా భారతదేశ ప్రజాలరా సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఉంది.మన ఆడపిల్లలకూ ఇంటి పక్కన తాత , బడిలో పంతులు , డ్రైవర్లు , ఇరుగుపొరుగువారితో భద్రత లేకుండా పోయింది.6 నేలలు నుంచి మైనర్ బాలికలను ఆత్యాచారలు చేసి చంపుతున్నారు. సోమవారం రోజున మన షాద్ నగర్ లో 3 సంవత్సరాల నడకరాని , మాటలురాని తల్లి పాలు త్రాగుతున్న పసి మ్నొగ్గపైకి కామంతో ఆత్యాచారనికి పాల్పడ్డ ముసలి మనవ మృగాన్ని దిశ నిందుతుల వలే ఎన్ కౌంటర్ చేయాలి. చేయ్యని పక్షములో రాస్తారోకోలు , ఆందోళనలు చేపడుతామని హేచ్చరింస్తున్నము అన్ని మహిళా సేవ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ మేస వేదవతి డిమాండ్ చేసారు.

## అలంపూర్ ఆలయాలను సందర్శించిన ఉన్నతాధికారులు



ప్రజా గొంతుక గద్వాల టౌన్:

శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ భారతి హెూలికేరి లు దర్శించుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పురేందర్ కుమార్ తెలిపారు. ఆలయము నందు ప్రస్తుతము ఉన్న అన్నదాన సత్రము ను వారు పరిశీలించడం జరిగినదని తెలియజేశారు. ఆలయము నందు పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు పురాతత్వ శాఖ వారిచే తగు అనుమతులు ఇప్పించ వలసినదిగా ఆలయ ఈ.ఓ. పురెందర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య లు వారికి లేఖ సమర్పించడం జరిగింది. వీరితో పాటు ఆలయ ఉప ప్రధాన అర్చకులు ,ఎక్స్ అఫిషియో సభ్యులు డి. ఆనంద్ శర్మ, ధర్మకర్తలు వేంకటేశ్వర రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, అడివప్ప, సి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్ లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ బుక్కులు పంపిణీ

– ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మోహిద్ పటేల్,

కంగ్టి, ఫిబ్రవరి 05, ప్రజా గొంతుక న్యూస్ :-



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని ఉర్దూ మీడియం జడ్పిహెచ్ఎస్ స్కూల్ లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో సాలారే మిల్లత్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ద్వారా ఉర్దూ మీడియం 10వ తరగతి విద్యార్థులకు సోమవారం మోడల్ టెస్ట్ పేపర్లును నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహిద్ పటేల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు కష్టపడి చదవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రహీమొద్దీన్, ఖేడ్ ఎంఐఎం ప్రధాన కార్యదర్శి మహ్మద్ మజార్, సంయుక్త కార్యదర్శి ఇమ్రాన్, ఖేడ్ మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంఏ.ఖాదర్, తడ్కల్ మైనార్టీ అధ్యక్షులు డాక్టర్ హమీద్, నాయకులు జలిల్ రుస్తుం, ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా బేగం, ఉపాధ్యాయులు ఫిర్దోస్, అనిత విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# చెప్పిన వెంటనే ఎల్ ఓ సి అందించిన ఎమ్మెల్యే మదన్మోహన్

### -కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆనందోత్సవం.

ప్రజా గొంతుక /ఎల్లారెడ్డి:



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి మండలం అన్నా సాగర్ గ్రామానికి చెందిన. రామా గౌడ్ గత మూడు మాసాల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు అప్పట్లో రామా గౌడ్ సొంత డబ్బులతో. చికిత్స చేయించుకున్న. ఇంకా తగ్గకపోవడంతో సోమవారం హైదరాబాదులో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఈ విషయం చెప్పగానే. వెంటనే స్పందించి. నిమ్స్ హాస్పిటల్ చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దీంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్పందించి వెంటనే లక్ష రూపాయలు ఎల్ఓసి అందించినందుకు. గ్రామ మాజీ సర్పంచ్ గంగారెడ్డి. గ్రామానికి చెందిన ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు

## పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరిపించాలి ... రైతులకు న్యాయం చేయాలి...!

– నిర్లక్ష్యం వహించిన సిసిఐ అధికారుల పై చర్యలు తీసుకోవాలి,

– సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్,



**నారాయణఖేడ్ ,ఫిబ్రవరి 05, ప్రజా గొంతుక న్యూస్ :-**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మూసివేసిన సీసీఐ (పత్తి) కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. సిపిఎం నారాయణఖేడ్ ఏరియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం లో పెద్ద ఎత్తున పత్తి పంట సాగు అవుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 3,55,802 ఎకరాలలో సుమారు 3,55,802 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతున్నదని అన్నారు.ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సిసిఐ 1,10,674 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేశారని ,ప్రైవేట్ వ్యాపారులు 20,816 మెట్రిక్ టన్నుల పత్తి కొనుగోలు చేసినట్టు అధికారులు లెక్కలు చెబుతున్నాయి. ఇంకా 2 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉన్నది. పత్తి సిసిఐ కొనక పోవడంతో ప్రైవేట్ వ్యాపారులు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని అన్నారు. సిసిఐ 7020 కి కొంటె ప్రైవేట్ వ్యాపారులు 5వెల నుండీ 6500/- రూ. క్వింటాళ్ కొంటున్నారూ. ప్రైవేట్ వ్యక్తులు,సిసిఐ ,మార్కెట్ అధికారులు కుమ్మక్కై నట్లు కనపడుతున్నదని విమర్శించారు.రైతులకు అన్యాయం చేస్తున్నా, నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సిసిఐ కేంద్రాలను తెరిపెంచాలని, రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నర్సింలు కాన్సిరాం సంతోష్,మోషప్ప,అరుణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి




– జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

సోమవారం నాడు కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పర్మర్ పింకేష్ కుమార్,రోహిత్ సింగ్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా కలెక్టర్ సి.హెచ్ శివ లింగయ్య.ఈ సందర్భంగా ఆయన ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో

జనగాం జిల్లా,చిల్పూరు (రెవెన్యూ మండలం) గ్రామానికి చెందిన మూల సంపత్ వ్యవసాయ శాఖకు సంబంధించి పంట నష్ట పరిహారం కోరుటకు దరఖాస్తు చేసుకున్నారు.జనగాం జిల్లా లింగాల ఘనపురం మండలం, వనపర్తి గ్రామానికి చెందిన మేకల ప్రశాంత్ జనగామ రెవెన్యూ శాఖకు సంబంధించి వారసత్వ భూమి రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసియున్నారు.జనగాం జిల్లా కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన విజయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కల పెంపకానికి డీఆర్డీవోకు సంబంధించి డ్రిప్ మంజూరుకు ఆర్జీ ద్వారా కోరారు.జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామం, గిర్నితండాకు చెందిన సూరజ్ నాయక్ ఘనపూర్ రెవెన్యూ శాఖకు సంబంధించి పట్టాదారు పాసు పుస్తకంలో భూమి పట్టా చేయుట కొరకు వినతిపత్రం అంద చేశారు.జనగాం జిల్లా లింగాల ఘనపురం మండలం నవాబుపేట గ్రామానికి చెందిన రాధాబాయి రెవెన్యూ శాఖకు సంబంధించి జై చొక్కారావు ఎత్తిపోతల పథకం కింద రిజర్వాయర్ నిర్మాణంలో ఇల్లు ముంపునకు గురవడంతో నష్ట పరిహారం ఇప్పించుటకు అర్జీ చేశారు.ఇలా తదితర సమస్యలపై (65) దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ ప్రజావాణిలో జనగామ ఆర్డిఓ మురళీ కృష్ణ,డిఆర్డిఓ మొగులప్ప,సిపిఓ యస్కె.ఇస్మాయిల్,డిఈఓ రాము, డీపీవో రంగాచారి,జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి,డిబ్ల్యూఓ జయంతి,డిఏఓ వినోద్ కుమార్,కలెక్టరేట్ ఎఓ రవిందర్,డిపిఓ రంగాచారి,సంబంధిత శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ లెప్రసీ జాతీయ అవగాహన సదస్సు



ప్రజా గొంతుక న్యూస్ /ఫిబ్రవరి 5 /

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనగడప గ్రామ పంచాయతీ లోని జడ్పీ హెచ్ సి పాఠశాల విద్యార్థులకు కుష్టి వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమం పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, ఆరోగ్య సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నివారణ పై హెల్త్ సూపర్వైజర్ ఎస్ పూర్ణారావు మాట్లాడుతూ వ్యాధి నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన నియమ నిబంధనలు పాఠశాల విద్యార్థులకు, గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మరియు టీచర్లు, వైద్య సిబ్బంది, హెచ్ వి, చంద్రకాంత , సిస్టర్ పి, రాణి , ఆశా కార్యకర్త, ఎం మనీలా , మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే జారే ను కలిసి ధన్యవాదాలు తెలిపిన ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్

ప్రజా గుంతకల్ న్యూస్/ ఫిబ్రవరి 5 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(కొత్తగూడెం)



సింగరేణి గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికల్లో ఐఎన్టియుసి కార్మిక సంఘం విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రజాక్ ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి ఎన్నికల సమయంలో కార్మికులతో మమేకమై ప్రతిరోజు మీటింగ్ లలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల కోసం ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీలను వివరిస్తు వాటిని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంతో కాలంగా ఏదురు చూస్తున్న సింగరేణి కార్మికుల కోరికలు తిరేలా కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఈ సందర్బంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కోరారు.

# ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి





- గ్రామస్థాయిలో త్రాగునీరు,పారిశుద్ధ్యం,పన్నుల వసూల్లకు ప్రత్యేక చర్యలు
- గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు ఒరియంటేషన్ ప్రోగ్రాం
-జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

సర్పంచులకు ఉన్న అన్ని అధికారాలు,బాధ్యతలు ప్రత్యేక గ్రామ పంచాయతీ అధికారులకు ఉంటాయని జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్,రోహిత్ సింగ్ లతో కలిసి ప్రత్యేక గ్రామ పంచాయతీ అధికారులకు ఒరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

కొత్తగా వచ్చిన గ్రామ పంచాయితీ రాజ్ యాక్ట్ లోని ప్రతి అంశాన్ని అధికారులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ మేరకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఇందులో భాగంగా

### పారిశుద్ధ్యం నిర్వహణ.....

గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుద్ధ్యం క్రమం తప్పకుండా నిర్వహించాలి. వైకుంఠధామం,పల్లె ప్రకృతి వనాలు,నర్సరీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.రోడ్లపై చెత్తను తొలగించాలన్నారు.ప్రతి ఇంటి నుంచి తడి చెత్త,పొడి చెత్త విడివిడిగా సేకరించాలన్నారు.

### తాగునీరు అందించటం.....

మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందించాలి.ఎన్ని ఇళ్లకు ఎన్ని లీటర్ల నీరు అందించేది రిజిస్టర్ చేయాలన్నారు.ఎంపీఓ,ఎంపీడీఓలకు అవగాహన కల్పించాలన్నారు.

### పరిశుభ్రతతో ఆరోగ్యం....

గ్రామాల్లో అనారోగ్యం బారిన పడకుండా తాగునీరు అందించే ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలన్నారు.బోరు బావులు,మురికి కాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.పాడుబడ్డ బంగ్లాలను తొలగించాలన్నారు.

### పన్నుల వసూలు......

ఇళ్లు,నల్లా పన్నులను క్రమం తప్పకుండా సమయానికి వసూలు చేయాలన్నారు.అవగాహన కార్యక్రమాలతో ప్రజల్లో అవగాహన కల్పించి,గ్రామాభివృద్ధి లో భాగస్వామ్యం చేయాలన్నారు.బడ్జెట్ లో 10 శాతం పచ్చదనానికి కేటాయించాలన్నారు.ఆదాయ వనరులను పెంచుకోవాలన్నారు.

### బహిరంగ మల,మూత్ర విసర్జన నిషేధం.....

గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్లను నిర్మించాలన్నారు.సెప్టిక్ ట్యాంక్ లు 2 గుంతల లోతు ఉండాలన్నారు.గ్రామంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఇన్స్టిట్యూషన్, కార్యాలయం,పాఠశాలలు,కళాశాలలకు కమ్యూనిటీ ట్యాంక్ లను నిర్మించాలన్నారు.ఈ నెల 7 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా 7న గ్రామ సభ నిర్వహించాలన్నారు.15న గ్రామ సభ నిర్వహించి గ్రామంలో ఉన్న ఏదైనా సమస్య పై అవగాహన,చర్చ జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి,ఆర్డీఓలు మురళీ కృష్ణ, రామ్మూర్తి, డీఆర్డీవో మొగులప్పా, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### పీఎం విశ్వకర్మ పథకం దరఖాస్తులకు ఆహ్వానం......

ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించిన బ్యానర్ లను బ్యాంకుల్లో,పథకానికి ధరఖాస్తు చేసుకునే కామన్ సర్వీస్ సెంటర్ లలో ఏర్పాటు చేయాలన్నారు జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య.కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్ తో కలిసి పి.యం. విశ్వకర్మ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకానికి (18 )కులవృత్తుల పనులు చేస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.వాటిలో వడ్రంగి, కమ్మరి,కంసాలి,మోచీలు,తాళాల మరమ్మతులు చేసేవారు,బైట కమ్మరి,అవసలి వారు,కుమ్మరి, మేదరి,ఉప్పరి,ఎరుకలి వారు,బొమ్మలు చేసేవారు,చాకలి, మంగలి,పూలల్లే వారు,దర్జీ, బెస్తవారు ఈ పథకానికి అర్హులు.ఈ పథకంతో గుర్తింపు కార్డు,ధృవీకరణ పత్రం ఇవ్వబడుతుంది.అలాగే 15,000 రూపాయల టూల్ కిట్ ను ప్రోత్సాహకంగా అందిస్తారు.ఆయా వృత్తుల పనిముట్ల కోసం ఈ పథకంతో ప్రోత్సాహకం లభిస్తుందని ఆయన చెప్పారు.ఈ పథకంతో కళా నైపుణ్యం పెంపొందుతుంది.వడ్డీ రాయితీ రుణ సదుపాయంతో వ్యాపార అవకాశాలు పెంపొందుతాయి.అభ్యర్థులు

రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు ఉండాలి.గత 5 ఏళ్లలో స్వయం ఉపాధి/వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ రుణాలు ఉండకూడదు.అయితే ముద్ర,స్వనిధి పథకాల లబ్ధిదారులు తమ రుణాలను చెల్లించినట్లైతే ఈ విశ్వకర్మ పథకానికి అర్హులు.ఈ పథకం కుటుంబంలోని ఒకరికి మాత్రమే పరిమితం.ప్రభుత్వ సర్వీసు లో ఉన్న వ్యక్తికి/కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు.కావున జిల్లాలోని ప్రజలు గమనించి ఈ పథకంను వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి రమేష్,డీపీవో రంగచారి,సీపీవో ఇస్మాయిల్,డీఆర్డీఓ మొగులప్ప, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యుడిషయల్ పవర్ ఉన్న జడ్జిలనే భద్రాచలం మొబైల్ కోర్ట్ జడ్జి గా నియమించాలి



**భద్రాచలం ఐటీడీఏ పీఓ కి వినతి పత్రం**

**ప్రజా గొంతుక ఫిబ్రవరి 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్:**

తప్పుడు ఆర్డర్లు ఇచ్చిన భద్రాచలం మొబైల్ కోర్టు మాజీ జడ్జిలు సిహెచ్ వెంకటేశ్వర్లు మరియు శివాజీల పై చట్ట పరమైన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేస్తూ.మొబైల్ కోర్టు మాజీ జడ్జిలు సిహెచ్ వెంకటేశ్వర్లు మరియు శివాజీలు ఇచ్చిన ఆర్డర్ లను మరల పరిశీలించి తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వినతి సోమవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటిడిఏ మొబైల్ కోర్టు లో మాజీ జడ్జిలు వెంకటేశ్వర్లు మరియు శివాజీలు డబ్బుకు అమ్ముడు పోయి డాకుమెంట్స్ పరిశీలించకుండా ఏక పక్షంగా ఇచ్చిన తప్పుడు ఆర్డర్లు లను తక్షణమే ఎంక్వయిరీ చేసి అవినీతిని పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో కి పిర్యాదు చేసిన ఆదివాసి నాయకులు,ఊకె ముక్తేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆదివాసులు పెద్ద ఎత్తున భద్రాచలం ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్ యందు పిఓ ని కలిసి,ఆదివాసులకి జరిగినులకు అన్యాయం గురించి వివరించడం జరిగింది, కేసు నెంబర్ ఓ ఎస్ నెంబర్ 365/2022 లో ఇంజక్షన్ ఆర్డర్ మరియు పోలీస్ ప్రొటెక్షన్ లను మా యొక్క రికార్డు మా యొక్క సాక్షాలు ఏది కూడా పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకొని డిక్రి ఆర్డర్ ఇచ్చిన మొబైల్ కోర్టు జడ్జి లు శివాజీ, సిహెచ్ వెంకటేశ్వర్లు,అడ్వకేట్ ఎంవి ప్రసాద్ మరియు కొంతమంది అడ్వకేట్స్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసి నాయకులు డిమాండ్ చేయడం జరిగింది.ములకలపల్లి మండల పరిధిలోని భూములు మరియు సంస్థాన్ పాల్వంచ పరిధి భూములు పూర్తి ఐదవ షెడ్యూల్ ఏరియా అయినప్పటికీ మొత్తం కోర్టును తప్పుదోవ పట్టిస్తు దీనిపై తగు విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కి పిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర నాయకులు ఊకె ముక్తేశ్వర్ రావు,బాడిశ బిక్షం దొర,సోయం చిన్నారి,కుంజ రవి,శెట్టిపల్లి రజిని,తాటి నాగరాజు,ఊకె పెద్దమ్మాయి,సోయం కృష్ణ కుమార్,ఒగ్గేల భద్రయ్య,తానం లక్ష్మి మరియు ఆదివాసీ నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది.

## గాంధీ సంస్థల సేవలు అభినందనీయం



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో ట్రినిటీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆవరణంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విచ్చేసి క్యాలెండరును గాంధీ సంస్థల ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ సంస్థల సేవలుఅభినందనీయం అని అన్నారు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల ఆధ్వర్యంలో సుస్థిర విద్యా వైద్యం వ్యవసాయ ఉపాధి చేతి వృత్తులు జీవనోపాదుల కల్పనే లక్ష్యంగా గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేయడం జరుగుతుందని ఆ సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండలం అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య, ఉజ్జినీ మంజుల ట్రినిటీ విద్యాలయాల డైరెక్టర్ కేవివి కృష్ణారావు బొబ్బిళ్ళమురళి సుర్వి నరసింహా గౌడ్ టి సురేందర్ పోలోజు శ్రీలత బొబ్బిళ్ళ సంధ్య ముట్కులోజు నీరజ వనంమమత పోలోజూ జయశ్రీ భవాని ఝాన్సిరాణీ ప్రసన్న లక్ష్మి కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## కమ్మరి భూపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో

# ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ





పెద్ద ఎత్తున కదిలిన శివ స్వాములు,శివ భక్తులు
శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం

**ప్రజాగొంతుక,చౌడాపూర్:**

మండల కేంద్రంలో సోమవారం రోజున చాకలి యాదయ్య నివాసంలో ద్వాదశ జ్యోతిర్లింగల మహా పడి పూజ కార్యక్రమం కమ్మరి భూపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కమ్మరి భూపాల్ గురుస్వామి మాట్లాడుతూ.....

జ్యోతిస్వరూపుడైన మహేశుడు ఈ పవిత్ర భారతావనిలో పన్నెండుచోట్ల జ్యోతిర్లింగ స్వరూపంలో వెలసి,భక్తులను కరుణిస్తున్నాడనీ కమ్మరి భూపాల్ గురుస్వామి అన్నారు.భారతదేశంలోని నాలుగుదిక్కులలో పన్నెండు జ్యోతిర్లింగాలున్నాయి.సముద్రపు ఒడ్డున రెండు (బంగాళాఖాతతీరంలో రామేశ్వరలింగం,అరేబియా సముద్రతీరాన సోమనాథలింగం)పర్వత శిఖరాలలో నాలుగు (శ్రీశైలంలో మల్లిఖార్జునుడు,హిమాలయాలలో కేదారేశ్వరుడు,సహ్యాద్రి పర్వతాలలో భీమశంకరుడు,మేరుపర్వతాలపై వైద్యనాథలింగం) మైదాన ప్రదేశాలలో మూడు (దారుకావనంలో నాగేశ్వరలింగం,ఔరంగాబాద్ వద్ద ఘృష్ణేశ్వర లింగం,ఉజ్జయినీ నగరంలో మహాకాళేశ్వర లింగం)నదుల ఒడ్డున మూడు (గోదావరీతీరాన త్ర్యంబకేశ్వర లింగం,నర్మదాతీరానా ఓంకారేశ్వరుడు,గంగానదీతీరాన విశ్వేశ్వరుడు).ఇలా మొత్తం పన్నెండు జ్యోతిర్లింగ రూపాలలోనున్న ఈ లింగాలు పరమశివుని తేజస్సులు.ఇవి ద్వాదశాదిత్యులకు ప్రతీకలు. పదమూడవ లింగం కాలలింగం.తురీయావస్థను పొందిన జీవుడే కాలలింగము. తైత్తీరీయోపనిషత్తుననుసరించి 1.బ్రహ్మ 2.మాయ 3.జీవుడు 4.మనస్సు 5.బుద్ధి 6.చిత్తము 7.అహంకారము 8.పృథ్వి 9.జలము 10.తేజస్సు 11.వాయువు 12.ఆకాశం %--% ఈ పన్నెండు తత్త్వాలే పన్నెండు జ్యోతిర్లింగాలు.ఇవన్నీ ప్రతీకాత్మకంగా మన శరీరంలో ఉన్నాయి.ఖాట్మండులోని పశుపతినాథలింగం ఈ పన్నెండు జ్యోతిర్లింగాలకు శిరస్సు వంటిది.ఈ జ్యోతిర్లింగాలలో ఒక్కొక్క జ్యోతిర్లింగానికి ఒక్కొక్క మహిమ ఉంది.ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించినా,స్పృశించినా అనేక మహిమలు మన జీవితాలలో ప్రస్ఫుటమవుతుంటాయి. పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకోలేనివారు,కనీసం ఒక్క లింగాన్నైనా దర్శించగలిగితే అనంతకోటి పుణ్యం లభిస్తుందనేది పెద్దలవాక్కు అని కమ్మరి భూపాల్ గురుస్వామి అన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు వేతనాలు చెల్లించాలని వినతి పత్రం అందజేత

కమీషనర్ ప్రిన్సిపాల్ సెక్రటరి కి వినతి పత్రం అందజేత







గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,రాష్ట్ర సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ మరియు ప్రిన్సిపాల్ సెక్రటరీని కలిసి ఏఎన్ఎంల జీతాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఆరు నెలలు గడుస్తున్నా వేతనాలు రాకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చిన్న పిల్లలను ఎత్తుకొని వెళ్లి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్నామని వాపోయారు. ఆరు నెలల పాటు పని చేయించుకుని ఇంతవరకు జీతాలు ఇవ్వకుండా ఏ విధంగా పని చేయాలి అని ప్రిన్సిపల్ సెక్రెటరీ,కమిషనర్లను అడగగా వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ఏఎన్ఎం ల యొక్క వేతనాలు చెల్లిస్తామని మీరు దిగులు పడవద్దని భరోసా ఇచ్చారు.గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న యూనియన్లకు వెంటనే నెలసరి జీతాలు వెయ్యకపోతే రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.వెంటనే ఏఎన్ఎం లకు న్యాయం చేయాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు కమిషనర్ ని కలిసి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు శివరాం నాయక్ ,ఏఎన్ఎంలు చిన్నమ్మ, స్వప్న, లక్ష్మి, సతి బాయి,సభిత, శారదా, చామంతి,సంతోష,సంధ్య, కళ్యాణి,స్వెచ,అనిత, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతతో పాలాభిషేకం



**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో డీసీసీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రజల బ్రతుకులు మారుతాయని,నిరుద్యోగ నిర్మూలన జరుగుతుందని,రైతులకు నీటి ఎద్దడి తీరుతుందని తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవం తో జీవిస్తారని పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దొరల చేతుల్లో పెడితే పది సంవత్సరాలు కేవలం ప్రచార ఆర్భాటాలు తప్ప తెలంగాణ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు.పైగా లక్షలాది కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలను ప్రజల ఆస్తులను అమ్మి దివాలా తీయించినటువంటి భారాస ప్రభుత్వం చేసిన మోసాలను దివాలా కోరుతనాన్ని ప్రశ్నించి ప్రజాపాలనను నిర్మాణం చేసి,ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించి,ఇంకా 100 రోజులకు సమయం ఉన్నప్పటికీ నాలుగు గ్యారెంటీలను అమలుచేసి తెలంగాణ ప్రజల జీవితాలలో నూతన వెలుగులు విరజింపడానికి నిరంతర కృషివలుడు అయినా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రజల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ జనగామ నియోజకవర్గ ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమానికి తన కలము ద్వారా తన గళం ద్వారా పాత పది జిల్లాలను క్షేత్రస్థాయి నుండి గుండె గొంతుక చేసుకుని చైతన్యపరిచిన డాక్టర్ అందెశ్రీ గారి జయ జయహే తెలంగాణ గీతాన్ని అధికార గీతంగా ప్రకటించి జనగామ పోరాట బిడ్డలను కన్న ఈ ప్రాంతాన్ని మరొక్కసారి గౌరవించి నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, సర్వల నర్సింగరావు,పట్టణ మాజీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి,జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్,జనగామ పట్టణ కౌన్సిలర్లు వంగాల కల్యాణి,గాదేపాక రామచంద్రం,జక్కుల వేణు,మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్,ప్యాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి,ఆలేటి సిద్దిరాములు,బడికే కిష్టస్వామి, లింగాల నర్సిరెడ్డి,సుంకరి శ్రీనివాస్ రెడ్డి,కాముని జయ శ్రీనివాస్,ప్రభాకర్ రెడ్డి,మోర్తాల ప్రభాకర్,రంగు రవి,పాముకుంట్ల మధు,అండాలు,ఎదునూరి యాదగిరి,కోటా నాయక్,తుపాకుల రాములు,మిద్దెపాక స్టాలిన్,మచ్చ ప్రవీణ్,సంజీవ్ రెడ్డి,గాదేపాక ప్రసాద్,గంధమల్ల కమలాకర్,గుగ్గిళ్ల శ్రీధర్,సత్యనారాయణ,వంగపల్లి శ్యామ్,పులిగిల్ల శివ,బనుక ప్రభాకర్,మారబోయిన ప్రకాశ్,నిఖిల్,అరవింద్, బక్క ప్రవర్ధన్,మున్ని బేగం,నగిల్లా సాయి, యుగేంద్ర,వెంకటేష్,పిట్టల భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ ప్రజాపంథా నాయకుల ను వెంటనే విడుదల చేయాలి

## ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు డిమాండ్

**ప్రజా గొంతుక ఫిబ్రవరి 5 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్:**



పాల్వంచ మండలం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ కార్యాలయం లో జరిగిన ముఖ్యల సమావేశంలో.పార్టీ జిల్లా నాయకులు.నిమ్మల రాంబాబు మాట్లాడుతూ.మార్చి నెలలో మూడు నాలుగు ఐదువ తారీఖున ఖమ్మం లో జరిగే మూడు విప్లవ పార్టీల విలీన సభ ను జయప్రదం చేయాలని.ఖమ్మం లో ప్రసారం చేస్తున్న పార్టీ,ప్రజాసంఘాల నాయకులు,కార్యకర్తల పై హెూటల్ యజమాని అనవసరంగా గొడవ పడి,ధాడి చేసి కొట్టగా పార్టీ నాయకులు వెళ్లి గొడవ జరిగిన విషయాన్ని అడిగినందుకు హెూటల్ యజమాని మళ్ళీ వ్యంగ్యంగా,హేళన చేస్తూ మాట్లాడినందున ఇది సరికాదని నాయకత్వం హెచ్చరించారని.పార్టీ ప్రచారాన్ని అడ్డుకోవాలని కుట్ర తో పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు.ఆవుల అశోక్,సి వై పుల్లయ్య తదితరుల పై కేసులు పెట్టి రిమాండ్ చేయడం జరిగిందని.వారిని వెంటనే విడుదల చేయాలని వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ నాయకులు.రాం శ్రీనివాస్,పగిడిపల్లి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## డిండి మండల ఐదవ మహాసభను జయప్రదం చేయండి




ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిండి మండల మహాసభ సోమవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కలకొండ కాంతయ్య విచ్చేసి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు పని దినాన్ని కల్పించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా రోజువారి కూలీ వెయ్యి రూపాయలు చెల్లించాలని రాష్ట్రంలో లక్షలాది ఎకరాల అసైండు ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ చేసి భూమిలేని నిరు పేదలకు ఆత్మగౌరవం కల్పించే విధంగా పనిచేయాలని కోరారు ప్రజా పాలనలో 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేయాలని వారు కోరారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలను ఫోటోలు పని ప్రదేశాలలో ఫోటో స్కానింగ్ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను విడుదల చేసి కొత్త పనులను కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.నూతన కమిటీ ఎన్నిక గౌరవ అధ్యక్షులుగా లాలయ్య అధ్యక్షులుగా వెంకటయ్య ఉపాధ్యక్షులుగా రాములు ప్రధాన కార్యదర్శిగా హుస్సేన్ సహాయ కార్యదర్శిగా దేవయ్య లింగమయ్య కోశాధికారిగా లక్ష్మమ్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశంలోసీపీఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, సీపీఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,సోమిడి శ్రీనయ్య,మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎలిమినేటి హుస్సేన్,వెంగలయ్య, భారీములు,నూనె వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ లు వెంకట్ రెడ్డి,మంజుల,చక్రి, లింగమయ్య, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో లలిత కొత్తగా మంజూరైన రేషన్ షాపును గ్రామపంచాయతీ గౌరారం ప్రారంభించారు






కల్వకుర్తి ఫిబ్రవరి 5 ప్రజా గొంతుక ప్రతినిధి పార్థు

ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామపంచాయతీ గౌరరాం గ్రామానికి కొత్తగా మంజురైనా రేషన్ షాప్ ను సోమవారం నాడు %వీ=హ% లలిత గారు %వీణా% ఆకుతోటపల్లి స్పెషల్ ఆఫీసర్ ఫరూక్ హుస్సేన్ గారు నూతన డీలర్ శివాని గారితో కలిసి ప్రారంభించారు...ఈ సందర్భంగా ఎంపీటీసీ నిట్ట మంగమ్మ నారాయణ గారు మాట్లాడుతూ గ్రామంలో కొత్త రేషన్ షాపు చేయడం వల్ల ప్రజలకు మరింత మెరుగైన సేవలు లభిస్తాయన్నారు.ఈ అవకాశనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు... ఈ కార్యక్రమంలో తిరుపతయ్య,అర్థం ప్రసాద్ మండల నాయకులు వెంకటాపురం శివ, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## పదవులు శాశ్వతం కాదు.. ప్రజాసేవ ముఖ్యం

– షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్

**షాద్ నగర్ :ప్రజా గొంతుక ప్రతినిధి**



తొమ్మిది రేకుల కేంద్రంలో మాజీ సర్పంచ్ బాలరాజు గౌడ్ పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్గాల లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదవులు శాశ్వతం కాదు ప్రజాసేవ ముఖ్యం అని అన్నారు. పదవులు హెూదాలు నిలిచిపోతామని అంటూ అనునిత్యం ప్రజాసేవ అందిస్తూ పదవి విరమణ పొందుతున్నమాజీ సర్పంచ్, డిప్యూటీ సర్పంచ్, పంది రామ్ రెడ్డి, పాలకవర్గానికి ఘనంగా సన్మానించడం చాలా సంతోషకరము, నేటితో వారి పదవి కాలము ముగిస్తున్న సందర్భముగా ఘనముగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్ పర్వీన్ పంది రామ్ రెడ్డి, ఎంపీటీసీ నాగిళ్ల యాదయ్య, పురుషోత్తం గౌడ్, గోష్క నరసింహ, నాగిళ్ల బాలయ్య,పదవి విరామన సందర్భంగా ఎంపీడీఓ%డ% ఎంపిఓ సెక్రెటరీ లక్ష్మి నారాయగౌడ్ వార్డు మెంబర్స్ ప్రజలు,తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది.



## 307 సర్వే ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంది.....



అధికారులు స్పందించండి

ప్రజా గొంతుక న్యూస్ / కుత్బుల్లాపూర్ రంగారెడ్డి జిల్లా/ బ్యూరో చీఫ్ సురేష్...

కలెక్టర్ ఆఫీస్ లో ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేసిన తీన్మార్ మల్లన్న టీం....

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధి మిధాలీ నగర్ సర్వేనెంబర్ 307 ప్రభుత్వ భూమిని కొందరు నాయకులు పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. కొండలు గుట్టలు లోయలు ఉన్న భూమినీ మట్టితో లెవెల్ చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు దేవేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్,సలహాదారుడు గోపాల్ యాదవ్,మరియు సభ్యులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఫిర్యాదు చేశారు .అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునే వరక ప్రజల తరఫున పోరాడుతామని అధికారుల సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## రోడ్ ప్రమాదంలో మృతి చెందిన యువకుడు కుటుంబాన్ని పరామర్శించిన డా.కోట రాంబాబు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలం పెద్దబీరువల్లి గ్రామానికి చెందిన యంద్రాతి వెంకటేశ్వర్లు నిన్న బోనకల్ లో జరిగిన రోడ్ ప్రమాదంలో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు నివాళులు అర్పించారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు.రాంబాబు వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు..

## మధిర లో ట్రైన్ దిగుతూ పాప ను మర్చిపోయి దిగిన తల్లిదండ్రులకు తిరిగి వారి పాప ను అప్పగించిన రైల్వే ఉద్యోగులు







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

విశాఖపట్నం ఎక్స్ప్రెస్ కి ఖమ్మం నుండి మధిర వస్తు, మధిర లో దిగవలసి ట్రైన్ కదులుతుంది అనే కంగారులో 6 సంవత్సరాల చిన్న పాపను ట్రైన్ లో మర్చిపోయి దిగారు, దిగి పాపను చూసుకుంటే ట్రైన్ వెళ్ళిపోయింది, వెంటనే పాయింట్స్ మెన్ కటారపు కృష్ణ సహాయంతో స్టేషన్ మాస్టర్ సల్మాన్ అబ్బాస్ కి తెలియజేస్తున్న తల్లిదండ్రుల బాధను ట్రైన్ దగ్గరకు వచ్చిన మోదుగు సైదులు వారిని గమనించి పాయింట్స్ మెన్, రైల్వే పోలీస్ మాతంగి వెంకటేశ్వర్లు లకు పాప ఫోటో పంపించి తరువాతి స్టేషన్లో స్టేషన్ మాస్టర్ కు తెలియజేయండి అని చెప్పి వెంటనే వచ్చిన పద్మావతి ఎక్స్ప్రెస్ కు పాప తల్లిని తీసుకొని వెళ్ళి, రాయనపాడు స్టేషన్లో పాపను గమనించిన అక్కడి ఆర్ పి యఫ్ సిబ్బంది జగదీష్, స్టేషన్ మాస్టర్ దగ్గర ఉన్న పాపను తీసుకొని తిరిగి నాగవల్లి ఎక్స్ప్రెస్ ను మధిర స్టేషన్ మాస్టర్ సహాయంతో మధిర లో అపుకొని పాపను తీసుకువచ్చారు, స్టేషన్ మాస్టర్ సల్మాన్ అబ్బాస్, పాయింట్స్ మెన్ కటారపు కృష్ణ, రైల్వే పోలీస్ మాతంగి వెంకటేశ్వర్లు, ట్రాక్మెన్ మోదుగు సైదులు సమక్షంలో పాపను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పాపను కాపాడి తీసుకువచ్చిన రైల్వే ఉద్యోగుల కు పాప తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

– యాసారపు కరుణాకర్,తాళ్లపల్లి శివరాం గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:





జనగామ జిల్లా వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందలేదని,వెంటనే పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జనగామ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి యాసారపు కరుణాకర్,ఓయూ జేఏసి నేత తాళ్లపల్లి శివరాం గౌడ్ లు జనగామ పట్టణంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి,ఏప్రిల్ నెలల్లో కురిసిన వడగండ్ల వర్షాలకు జనగామ జిల్లా లో నర్మెట్ట,బచ్చన్నపేట,తరిగొప్పుల జనగామ రూరల్,కొడకండ్ల దేవరుప్పుల,పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్, చిల్పూర్,లింగాల ఘనపురం మరియు జఫర్గడ్ మండలాలలో సుమారు 42 వేల ఎకరాలలో పంట నష్టం జరిగి 26 వేల మంది రైతుల చేతికి వచ్చిన పంట రాలిపోయి తీవ్రంగా నష్టపోయారు అని అన్నారు.గత ప్రభుత్వం ఎకరానికి 10 వేల రూపాయలు నష్ట పరిహారం ఇస్తాము అని ప్రకటించి ఇవ్వలేదని,సి.ఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో అయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు.ఈ దీక్ష కు ఏం.ఎస్.పి జిల్లా నాయకులు గువ్వల రవి,బీఎస్పీ జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ జేరిపోతుల కుమార్,టిఎంఆర్పిఎస్ జనగామ జిల్లా నాయకులు ఇరుగు యాకయ్య,నాయకులు నర్రా నవీన్,కొలిపాక శివరాజ్ సంఘిబావం తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కర్ల ఎలేందర్ రెడ్డి,ఎర్ర నరహరి,యాసారపు వెంకటేష్,చెండేటి నర్సయ్య,సాంబరాజు జంపన్న,తాండ్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## నేర సమీక్ష సమావేశం



కొహెడ/హుస్నాబాద్ ఫిబ్రవరి.05 (ప్రజా గొంతుక) :-

హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని, హుస్నాబాద్, కోహెడ మరియు అక్కన్నపేట మండలాలకు సంభందించిన ఎస్. ఐ లు అలాగే, ఇన్వెస్టిగేషన్ అధికారులతో సర్కిల్ లెవెల్ నేర సమీక్ష సమావేశాన్ని సోమవారం హుస్నాబాద్ సి.ఐ ఎర్రల కిరణ్ నిర్వహించారు. నేరాల పురోగతి, దొంగతనాల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణ మొదలగునవి సమీక్ష సమావేశం జరిపారు. హుస్నాబాద్ ఎస్.ఐ మహేష్ ,కోహెడ ఎస్.ఐ తిరుపతి, అక్కన్నపేట్ ఎస్.ఐ వివేక్, ఇన్వెస్టిగేషన్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి



యాసారపు కరుణాకర్,తాళ్లపల్లి శివరాం గౌడ్

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ జిల్లా వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందలేదని,వెంటనే పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జనగామ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి యాసారపు కరుణాకర్,ఓయూ జేఏసి నేత తాళ్లపల్లి శివరాం గౌడ్ లు జనగామ పట్టణంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి,ఏప్రిల్ నెలల్లో కురిసిన వడగండ్ల వర్షాలకు జనగామ జిల్లా లో నర్మెట్ట,బచ్చన్నపేట,తరిగొప్పుల జనగామ రూరల్,కొడకండ్ల దేవరుప్పుల,పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్, చిల్పూర్,లింగాల ఘనపురం మరియు జఫర్గడ్ మండలాలలో సుమారు 42 వేల ఎకరాలలో పంట నష్టం జరిగి 26 వేల మంది రైతుల చేతికి వచ్చిన పంట రాలిపోయి తీవ్రంగా నష్టపోయారు అని అన్నారు.గత ప్రభుత్వం ఎకరానికి 10 వేల రూపాయలు నష్ట పరిహారం ఇస్తాము అని ప్రకటించి ఇవ్వలేదని,సి.ఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో అయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు.ఈ దీక్ష కు ఏం.ఎస్.పి జిల్లా నాయకులు గువ్వల రవి,బీఎస్పీ జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ జేరిపోతుల కుమార్,టిఎంఆర్పిఎస్ జనగామ జిల్లా నాయకులు ఇరుగు యాకయ్య,నాయకులు నర్రా నవీన్,కొలిపాక శివరాజ్ సంఘిబావం తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కర్ల ఎలేందర్ రెడ్డి,ఎర్ర నరహరి,యాసారపు వెంకటేష్,చెండేటి నర్సయ్య,సాంబరాజు జంపన్న,తాండ్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 8 వ. వార్డ్ జంగాల కాలనీలపై ప్రత్యేక దృష్టి



ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**ప్రజా గొంతుక వనపర్తి జిల్లా ప్రతినిధి.......**

వనపర్తి పట్టణంలోని 8వ వార్డులో గల జంగాల కాలనీలో సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పర్యటించారు గుట్టపై గల జంగాల కాలనీలో ని వీధులు వెంట ఆయన తిరిగి వారి ఇండ్లను పరిశీలించారు వీలైనంత త్వరగా ఈ కాలనీలలో పూర్తి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు బుడగజంగాలు, కేవలం ఓట్ల కోసమే వాడుకునే వారు కాదని వారికి కూడా మంచి జీవన విధానాన్ని అందించేందుకు తాను కట్టుబడి ఉంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు అదేవిధంగా కౌన్సిలర్ విభూతి నారాయణ మాట్లాడుతూ గతంలో ఏ పార్టీ నాయకులు కూడా బుడగ జంగాలను పట్టించుకోలేదని మా బుడగ జంగాల కాలనీలో సమస్యలను డ్రైనేజీలు తాగునీరు లైటింగ్ ఇప్పుడు వరకు కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చీరల సత్యం మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాల్క సుమన్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వాక్యాలను నిరసిస్తూ
మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు

**ప్రజా గొంతుక న్యూస్.**

మంచిర్యాల పట్టణంలో సోమవారం నిర్వహించిన పార్లమెంటరీ స్థాయి సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చెప్పు చూపుతో చెప్పుతో కొడతా అని అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తూ మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంచిర్యాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు పెంట రజిత పట్టణ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత పట్టణమైనార్టీ అధ్యక్షులు నజీర్ యూత్ కాంగ్రెస్ నాయికిని సురేందర్ ఎన్ ఎస్ యు ఐ.పట్టణ అధ్యక్షులు వెంకట సాయి కాంగ్రెస్ నాయకులు కలువల జగన్ శ్రీనివాస్ గౌడ్,బోల్లం భీమన్న ,కంకణాలు శ్యామ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్




పాపన్నపేట మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ నరేష్ కు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ,శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని పాపన్నపేట ఎస్ ఐ నరేష్ సోమవారం మీడియాతో పేర్కొన్నారు.చట్టాన్ని అమలు పరుస్తామని,నేరాల నియంత్రణకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.శాంతికి విఘాతం కలగకుండా పాపన్నపేట మండల ప్రజలు జీవనం కొనసాగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

- యాసారపు కరుణాకర్,తాళ్లపల్లి శివరాం గౌడ్

**ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ జిల్లా వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందలేదని,వెంటనే పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జనగామ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి యాసారపు కరుణాకర్,ఓయూ జేఏసి నేత తాళ్లపల్లి శివరాం గౌడ్ లు జనగామ పట్టణంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి,ఏప్రిల్ నెలల్లో కురిసిన వడగండ్ల వర్షాలకు జనగామ జిల్లా లో నర్మెట్ట,బచ్చన్నపేట,తరిగొప్పుల జనగామ రూరల్,కొడకండ్ల దేవరుప్పుల,పాలకుర్తి, స్టేషన్ఘన్పూర్, చిల్పూర్,లింగాల ఘనపురం మరియు జఫర్గడ్ మండలాలలో సుమారు 42 వేల ఎకరాలలో పంట నష్టం జరిగి 26 వేల మంది రైతుల చేతికి వచ్చిన పంట రాలిపోయి తీవ్రంగా నష్టపోయారు అని అన్నారు.గత ప్రభుత్వం ఎకరానికి 10 వేల రూపాయలు నష్ట పరిహారం ఇస్తాము అని ప్రకటించి ఇవ్వలేదని,సి.ఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో అయిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు.ఈ దీక్ష కు ఏం.ఎస్.పి జిల్లా నాయకులు గువ్వల రవి,బీఎస్పీ జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ జేరిపోతుల కుమార్,టిఎంఆర్పిఎస్ జనగామ జిల్లా నాయకులు ఇరుగు యాకయ్య,నాయకులు నర్రా నవీన్,కొలిపాక శివరాజ్ సంఘిబావం తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కర్ల ఎలేందర్ రెడ్డి,ఎర్ర నరహరి,యాసారపు వెంకటేష్,చెండేటి నర్సయ్య,సాంబరాజు జంపన్న,తాండ్ర




వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## భారీ కేడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించండి.




ఇన్స్పెక్టర్ ను కలిసిన భీమ్ పే బ్యాక్ సొసైటీ సభ్యులు.

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**

కొందుర్గు:ప్రమాదాలు జరగకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేయాలంటూ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య ను కలిసి వినతిపత్రం అందజేసిన భీమ్ పే బ్యాక్ సొసైటీ సభ్యులు.ఇందులో భాగంగా మండలంలోని రాంచంద్రాపూర్ చౌరస్తాలో అధికంగా వాహనాల రాకపోకల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన చెందారు. అధిక వేగంతో రావడం వల్ల ప్రమాదవ జరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలు జరగకుండా చౌరస్తాలో వాహనాల వేగాన్ని తగ్గించడానికి గాను భారీకేర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఇన్స్పెక్టర్ కోరినట్లుగా తెలిపారు. ఇందుకు స్పందించిన ఇన్స్పెక్టర్ వెంటనే భారీకేర్లు ఏర్పాటు చేయడం జరిగింది. వాహనాల ప్రమాదాలు జరగకుండా స్పందించిన ఇన్స్పెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇన్స్పెక్టర్ కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో సొసైటీ సభ్యులు గ్రామ మాజీ సర్పంచ్ దర్గా సరస్వతి వెంకటేష్, వార్డు సభ్యులు సుధాకర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి




**ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:**

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకేతర ఉద్యోగ నియామకాలను నోటిఫికేషన్ ద్వారానే చేపట్టాలని ఏఎస్పి ఏవీఎస్పీ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాశాలలోని సిస్టం ఆపరేటర్, అటెండర్, స్వీపర్ పోస్టులలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులను భర్తీ చేశారని తెలుసుకొని, సోమవారం దుమ్ముగూడెం కళాశాలను సందర్శించి ప్రిన్సిపాల్ ను వివరణ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో అటువంటి నియామకాలు ఏమి జరగలేదని కళాశాల ప్రిన్సిపల్, ఏవీఎస్పీ సంఘం నాయకులకు వివరణ ఇచ్చారు. అనంతరం ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు మాట్లాడుతూ కళాశాలకు సంబంధించిన ఏ ఉద్యోగాన్ని అయినా ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారానే నియమించాలని, అక్రమంగా, అడ్డదారిలో ఉద్యోగ నియమకాలు చేపడితే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ ఉద్యోగ నియామకాలపై త్వరలోనే ఉన్నతాధికారులను కలుస్తామని తెలియజేశారు. డివిజన్ నాయకులు బాడిస నాగరాజు, వెంకటేష్, సోడి సాయి చందు, భీమరాజు, వరస వీరు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న భవనం....



ప్రజా గొంతుక న్యూస్/ హాలియా/ బ్యూరో చీఫ్ సురేష్...

బా%శీ%కాపురం గ్రామంలో గల పాఠశాలలో ఉన్న పాత భవనం శిథిలావస్థకు చేరింది.నిత్యం పాఠశాలలోని చిన్నారులు గ్రామస్తులు ఆ భవనం దారి గుండా వెళుతూ ఉంటారు. శిథిలావస్థలో భవనం దగ్గరనుండి వెళ్లడం వలన ప్రమాదం జరిగే అవకాశం పొంచి ఉంది.అని గ్రామస్తులు భావించి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చి వేయడానికి అనుమతి కోరుతూ ఎంఈఓ కి గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ఉన్నాం కౌసల్య చిన్న వెంకటేశ్వర్లు, పేలపూడి బాలకృష్ణ, మారపాకుల మల్లికార్జున్, మరియు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి




ప్రత్యేక అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండాలి.

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ఫిబ్రవరి 7వ తారీకు నుంచి 15వ తారీకు వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని రాబోయే వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో గ్రామాల ప్రత్యేక అధికారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్ ల పదవీకాలం ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించే వరకు గ్రామాలలో ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగుతుందని అన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల విధి నిర్వహణ బాధ్యతలు అభినందనీయమని నూతనంగా వచ్చిన ప్రత్యేక అధికారులకు సహకరిస్తూ గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో నియామకమైన ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉండాలని నూతన చట్టంపై అందరికీ అవగాహన కలిగి వుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి . శ్రీజ, ప్రత్యేక అధికారులు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య , డి ఎం హెచ్ ఓ అప్పయ్య , జెడ్పి సీఈవో ప్రసూన రాణి, ఎస్సీ డెవలప్మెంట్ ఈ డి తుల రవి , మత్స్యశాఖ అధికారి శ్రీపతి , ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు జరిగేలా బ్యాంకులు చూసుకోవాలి



**పంటలకు ఆర్థిక స్థాయిపై కలెక్టర్ ప్రత్యేక సమావేశంలో వెల్లడి.**

ప్రజా గొంతుక :

రంగారెడ్డి జిల్లా బ్యూరో:బ్యాంకర్లు పంటల ఆర్థిక స్థాయి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) నిర్ణయంలో ఉదారంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.వివిధ పంటలకు ఆర్థిక స్థాయి నిర్ణయం( స్కేల్ ఆఫ్ ఫైనాన్స్)పై సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లాల బ్యాంకర్లు, ఎల్డిఎంలు,వ్యవసాయ, ఉద్యానవన, మత్స, పశుసంవర్ధక, అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ శశాంక అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,,ఆయా పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఎక్కువగా ఇస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.బ్యాంకులు ఇచ్చే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ మొత్తాన్ని పెంచినట్లయితే ఎకరాకు వచ్చే రుణ సహాయం సైతం పెరుగుతుందని,దీనిని దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సాయం నిర్ణయంపై ఉదారంగా ఉండాలని,ఇదే విషయాన్ని రాష్ట్ర స్థాయికి ప్రతిపాదించాలని సూచించారు.ముఖ్యంగా అన్ని రకాల పంటలకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ సానుకూలంగా ఇచ్చేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో డిసిసిబి సీఈవో భాస్కర సుబ్రహ్మణ్యం, రంగారెడ్డి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి అంజిల్ప, మత్స్యశాఖ అధికారి సుకిర్తి, వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, ఉమ్మడి జిల్లాల సెరికల్చర్,ఉద్యాన శాఖల అధికారులు, ఉమ్మడి జిల్లాల ఎల్డీఎంలు, నాబార్డ్ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

ప్రజా గొంతుక



# ములుగు గట్టమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రులు




ప్రజా గొంతుక న్యూస్/ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: రవాణాశాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గట్టమ్మ దేవాలయం ను దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

అనంతరం ఇంచర్ల లోని ఏర్రి గట్టమ్మ దేవాలయం ను దర్శించుకున్నరు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్ పి శబరిష్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయండి

ప్రజా గొంతుక గద్వాల టౌన్:



దేశ రాజధాని ఢిల్లీలో ఎంపీ రాములు తో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలిసి సెంట్రల్ స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ సంజయ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. గద్వాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయం , జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. గద్వాల నియోజకవర్గంలో విద్యభివృద్ధికి జాతీయ విద్యా సంస్థలైన కేంద్రీయ విద్యాలయంను మల్దకల్ మండలంలో, జవహర్ నవోదయ విద్యాలయంను కేటీ దొడ్డి మండలంలో ఏర్పాటు చేయాలని వారు కోరారు. గద్వాల తాలూకా విద్యాభివృద్ధిలో వెనుకబడి ఉంది అని, వెనుకబడడానికి కారణం సరైన విద్యా సంస్థలు అందుబాటులో లేనందున సరైన విద్యా ప్రమాణాలను మా నియోజకవర్గ విద్యార్థులు అందుకోలేక పోతున్నారని వినతి పత్రంలో తెలియజేశారు. అందుచేత జాతీయ స్థాయిలో రాణించలేకపోతున్నారని కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేసి విద్యభివృద్ధికి తొడ్పాటును అందించాలని కోరారు.

# కాశీ కోటేశ్వరరావు ను ఘనంగా సన్మానించిన డా.కోట రాంబాబు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం మాటూరు గ్రామంలో గ్రామ ఉపసర్పంచిగా పనిచేసిన కాశీ కోటేశ్వరరావును గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డా.కోట రాంబాబు మాట్లాడుతూ గ్రామానికి ఉప సర్పంచ్ గా కాశీ కోటేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో వారు ఇంకా అత్యున్నత స్థాయిలో వుండాలి అని కోరారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎకిటాల కృష్ణారావు, మాజీ సర్పంచ్ కొంగల ప్రసాద్, కపిలవాయి సత్యనారాయణ రాజు, బొర్రా శ్రీను, పుట్టా పుల్లారావు, గోపాల కృష్ణ, కొట్టే విజయలక్ష్మి, రాయబారపు పుల్లారావు, పుట్టా అబ్రహాం, మోదుగు జోసెఫ్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు :: రాష్ట్ర రవాణా : బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు: మేడారం మహా జాతరలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర రవాణా %ద% బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

సోమవారం మేడారంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ స్టేషన్ ను రాష్ట్ర రవాణా %ద% బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయితీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, టీ ఎస్ ఆర్ టీ సి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ లతో కలిసి మేడారంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ స్టేషన్ ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం మేడారం హరిత హోటల్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ, మేడారం దేశంలోనే పెద్ద వన జాతరని, ఏ ఒక్క భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని శాఖలు సమన్వయంతో జాతర ఏర్పాట్లు చేశాయి. కొన్ని చిన్న చిన్న పనులు తప్ప అన్ని పూర్తయ్యాయన్నారు.మేడారం జాతరకు వచ్చే సామాన్య భక్తులకు, విఐపిలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. జాతరకు వచ్చే సామాన్య భక్తుల కోసం 6 వేల బస్సులు ఏర్పాటు చేశామన్నారు.ఆదివాసీ సంప్రదాయం ప్రకారం జాతర నిర్వహణ జరుగుతుందన్నారు.

16వ తేదీ నుంచి ఆర్టిసి క్యాంప్ భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నాంమని అన్నారు.శ్రీ సమ్మక్క సారమ్మ మహా జాతరకు ఆర్టీసీ భక్తుల ప్రయాణం కోసం ఆరువేల బస్సులను సిద్ధం చేసిందన్నారు. జాతర సమయంలో సమస్యలు రాకుండా చూడటం కోసం ఆర్టీసీ ఎండీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 10 బృందాలను ఏర్పాటు చేశాం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం జాతర సమయంలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణా సౌకర్యం కల్పిస్తున్నాం అని అన్నారు.

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 14.50 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ ద్వారా ఉచితంగా ప్రయాణించారని అన్నారు.ఆర్టీసీ మేడారం జాతరలో ఇప్పటివరకు ఒక లక్ష పదివేల మంది భక్తులకు సేవలు అందించిందని తెలిపారు. 70 వేల మంది మహిళలు ఆర్టీసీ ఉచిత ప్రయాణ సేవలను వినియోగించుకున్నారు.మహా జాతరకు ఆర్టీసీ సిబ్బంది కుటుంబ సభ్యులుగా జాతరకు వచ్చే భక్తులకు సేవలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాల కి ఒకసారి జరిగే మహా అద్భుత ఘట్టం మేడారం జాతర భక్తుల సౌకర్యార్థం 105 కోట్ల రూపాయల నిధులతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయలన్నారు. జాతర పనులను నిరంతరం అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐ టి డి ఎ పి ఓ అంకిత్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి శ్రీజ, ఆర్ టి సి అధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం యంత్రాల మొదటి

# స్థాయి తనిఖీ పారదర్శకంగా నిర్వహణ : ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ ( ఎఫ్ ఎల్ సి) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కలెక్టరెట్ లోని ఈ వి ఎం గోడౌన్ లో ఈవిఎం మెషిన్ల లెవెల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ 2024 సాదారణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం, న్యూడిల్లి సూచనలు మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ గారు జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 636 బియు లు, 484 సియూ లు, 489 వివి పాట్ లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటి స్థాయి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఈ ప్రక్రియను లైవ్ వెబ్‌కాస్టింగ్ ద్వారా చూసేలా ఏర్పాట్లు చేశామన్నారు.

అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణు గోపాల్ పర్యవేక్షణలో ఎఫ్ఎల్‌సీ నిర్వహణ జరుగుతున్నదని అన్నారు.ఈవీఎంలలో సాంకేతిక లోపాలను నిపుణులు పరిశీలిస్తారన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

# ఆత్మవిశ్వాసంతో దేనినైనా జయించవచ్చు



అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుకు చేయూత నందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్.

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి:కె అనిల్ కుమార్.

ములుగు : ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసంతో దేనినైనా జయించవచ్చునని మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు,అనారోగ్యంతో బాధపడుతున్న జర్నలిస్టుకు సాయం అందించి తస్లీమా మానవత్వాన్ని చాటుకున్నారు,ములుగు జిల్లా ఇంచర్ల గ్రామానికి చెందిన వి6 జర్నలిస్ట్ కుంచం రమేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం మీడియా మిత్రుల ద్వారా తెలుసుకొని ఆదివారం వెళ్ళి అతన్ని పరామర్శించి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన తస్లీమా సహృదయాన్ని చాటుకున్నారు,జీవితంలో ప్రతి ఒక్కరికీ సమస్య ఉంటుందని, ఎలాంటి సమస్యనైనా ఆత్మవిశ్వాసంతో జయించి,మనోధైర్యంతో ముందుకుసాగాలని తస్లీమా అన్నారు,అధైర్యపడొద్దు అక్కగా అండగా ఉంటానని తస్లీమా అన్నారు,తస్లీమా వెంట మీడియా ప్రతినిధులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ %ద% ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షుడు గా గరిగంటి నవీన్



**పెద్దవంగర ఫిబ్రవరి 4(ప్రజా గొంతుక )తొర్రూరు:**

పెద్ద వంగర మండల అధ్యక్షులు గా గరిగంటి నవీన్(చిన్న వంగర గ్రామం) ను నియమించడం జరిగిందిఎన్నికైన నవీన్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న సూచన మేరకు తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు మాదం రజనీ కుమార్ కి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవన మేడం కి మరియు జనగాం జిల్లా కన్వీనర్ మంద దిలీప్ ,జిల్లా కో కన్వీనర్ కాసోజు బ్రహ్మాచారి ,

పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి గాడిపెల్లి యాకన్న కి మరియు,నాకు సహకరించిన గ్రూపులోని మీడియా మిత్రులకు,మరియుటీం సభ్యులకు,కృతజ్ఞతలు తెలియేస్తున్నాను అన్నారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుడు పై కేసు నమోదు



తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

మండలంలోని సోలిపురం గ్రామానికి చెందిన ఎదునూరి సిద్దయ్య నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నాడని సమాచారంతో సోమవారం దాడి చేయగా అతని వద్ద 13 కెఎఫ్ లైట్ బీర్లు 13 కెఎఫ్ స్ట్రాంగ్ బీర్లు మూడు క్వార్టర్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాటి విలువ సుమారు 5000. మద్యాన్ని సీజ్ చేసి నిర్వాహకుడి పై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. గ్రామాలలో నిబంధన విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నోటి దురుసు తగ్గించుకోకపోతే నోరే లేకుండా చేస్తాం.

**ముఖ్యమంత్రికే చెప్పు చుపిస్తావా?**

**అధికారం కోల్పోవడంతో బాల్క సుమన్ కు పిచ్చి ముదిరింది**

**బాల్క సుమన్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ నాయకులు.**

**బేషరతుగా క్షమాపణ చెప్పాలి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జల్లపల్లి నరేందర్ డిమాండ్.**



**ప్రజా గొంతుక :రంగారెడ్డి జిల్లా బ్యూరో**

గత ఎన్నికల్లో టీఆర్ఎస్ నాయకులు,మాజి ఎమ్మెల్యే బాల్క సుమన్ అధికారం కోల్పోవడంతో పిచ్చి కుక్క కరిచి మరింత పిచ్చి ముదిరినట్లయింయిందని వైద్యులకు చూపించుకోకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అందరిని కరిచే అవకాశాలు ఉన్నాయని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ మంచిర్యాలలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ మాజి ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన(ప్రజా గొంతుక న్యూస్)తో మాట్లాడుతూ,,,పదేండ్లు అధికారంలో ఉండి తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా చేసి అటు యువతను,ఇటు గ్రామీణ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి నాశనం చేసింది కాకుండా,ప్రజాపాలన దిశగా పాలన సాగిస్తూన్న మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చెప్పు చూపించి,ఇష్టరాజ్యంగా,అడ్డగోలుగా నోటికి ఎంత వస్తే అంత మాట్లాడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు.బీఆర్ఎస్ అంటే(బార్ అండ్ రెస్టారెంట్ పార్టీగా)మార్చి రాష్ట్రాన్ని ఆగం చేశారని మండిపడ్డారు.చెప్పులు మీకే కాదు మాకు ఉన్నాయని గుర్తు చేశారు.అధికారం పోయినా అహంకారం ఇంకా తగ్గలేదని బాల్క సుమన్ పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకొని, మా ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డిగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిచో రేవంత్ రెడ్డి అభిమానులు,కార్యకర్తలు,ప్రజలు అసెంబ్లీ గేటు ఎదురుగా నిలబెట్టి పాతరేస్తామని హెచ్చరించారు.పిచ్చి కుక్క కరిచిన బాల్క సుమన్ ను మంచి ఆసుపత్రికి చూపించాలని, లేనిచో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరిని కరిచే అవకాశం ఉందని హెద్దేవా చేశారు....